

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
ఆదివారం | 05 నవంబర్ 2023 | www.navatelangana.com

గూడెం గులాబీమయం...

- సీఎం సభకు ముస్తాబైన ప్రకాశం స్టేడియం
- 80 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు
- వనమా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పార్టీ శ్రేణులు
- స్టేడియంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 150 మంది వాలంటీర్లు
- స్టేడియం లోపల, బయట 8 భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు



బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఆదివారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు ప్రకాశం స్టేడియం గ్రౌండ్ ముస్తాబయిందని కొత్తగూడెం నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. సభకు సుమారు 80 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

12లో...



కమ్యూనిస్టులులేని చట్ట సభలు...
విగ్రహాలులేని దేవాలయాలు

- కమ్యూనిస్టుల ప్రభావం తగ్గబట్టే అప్రజాస్వామిక పాలన
- నిత్యం ప్రజల గురించే ఆలోచించే కామ్రేడ్లను ఆదరించండి
- ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) ఒంటరిగానే పోటీ
- రాష్ట్ర వ్యాప్తంగా 24 సీట్లలో పోటీకి దిగుతున్నాం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

8లో...

బీఆర్‌ఎస్‌ను బంగాళాఖాతంలో ముంచాలి

- పదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేశారు
- దొరల తెలంగాణ కాదు..

ప్రజా తెలంగాణ కావాలి

- యడవల్లి అసెంబ్లీ ఎన్నికల ప్రచార

సభలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

నవతెలంగాణ-ముదిగొండ



బారాస, బీజేపీ పార్టీలు కలిసి రాష్ట్ర సంపదను దోచుకుని ప్రజలను మోసం చేస్తూ పాలన చేస్తున్నారని ఆ పార్టీలను బంగాళాఖాతంలో ముంచాలని సిఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క బారాస ప్రభుత్వంపై ఘాటు విమర్శించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలో యడవల్లి యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం భట్టి పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. పాత లక్ష్మీపురం, మేడేపల్లి, ధనియాల గూడెం కట్టకూరు, సీతారాంపురం, మాదాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప, బారాస పదేళ్ల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరగలేదని ఆయన ఆరోపించారు. పదేళ్లపాటు రాష్ట్ర సంపదను కల్వకుంట్ల కుటుంబం లూటీ చేసిందన్నారు. నిధులు, నీళ్ల కోసం కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షల నెరవేరలేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ ఆశించిన మేరకు రాష్ట్రంలో ప్రజల వద్దకు సంపద చేరలేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని నిలువెల్ల దోపిడీ చేసి కేసీఆర్, కెటీఆర్, అల్లుడు హరీష్ రావుకు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమల చేస్తామని ఆయన చెప్పారు. దొర్ల పాలన కాదని, ప్రజా తెలంగాణ కావాలన్నారు. భూమిలేని నిరుపేదలకు, ఇంటి జాగాలు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందజేస్తామన్నారు. రైతులు, మహిళలు, యువతి, యువకులకు, విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఆర్థిక సాధికారిత సాధించేటట్లు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాలకుడు పాలించేవాడై, లేక ప్రశ్నించేవాడై ఉండాలని, అటు, ఇటు కాని వాళ్లతో మనకు ఉపయోగం లేదని భట్టి పరోక్షంగా బారాస అభ్యర్థి లింగాలను ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసిన నాగార్జునసాగర్, శ్రీరామ్ సాగర్, శ్రీపాద యల్లంపల్లి బ్యారేజీలు దశాబ్దాలుగా అనేక వరదలు వచ్చినా కుంగి పోలేదని, చెక్కు చెదరలేదని భట్టి స్పష్టం చేశారు.

ఈ ప్రాంతంలో సాగు, తాగునీటి విద్యుత్ వెలుగులు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. బారాసను చిత్తుగా ఓడించి,కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని మల్లు భట్టి విక్రమార్క కోరారు. తొలిత గ్రామ గ్రామాన భట్టి విక్రమార్కు పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు పూలతో స్వాగతం పలికి కుంకుమ బొట్లు పెట్టి, హారతితో దీవించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు జెట్టి కుసుమకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, యడవల్లి గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య నాయకులు కందిమల్ల వీరబాబు, మహమ్మద్ అజ్గర్ పాల్గొన్నారు.



లింగాల ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించిన కొండబాల

నవతెలంగాణ-ముదిగొండ

మధిర బారాస అభ్యర్థి లింగాల కమల్ రాజు ఎన్నికల ప్రచార రథాన్ని రాష్ట్ర విత్తనభివృద్ధి సంస్థ చైర్మన్, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ కొండబాల కోటేశ్వరరావు శనివారం ముదిగొండలో జెండా ఊపి లాంచనీయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బారాస అభ్యర్థి లింగాల కమల్ రాజును గెలిపించాలన్నారు. ఈ నెల 8న లింగాల కమల్ రాజు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఈ ప్రచార సభల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు వాచపల్లి లక్ష్మారెడ్డి, ఎంపీపీ సామినేని హరిప్రసాద్ నాయకులు పోట్ల ప్రసాద్, ఎర్ర వెంకన్న, పసుపులేటి వెంకట్, మీగడ శ్రీనివాస్ యాదవ్, బంక మల్లయ్య గడ్డం వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి ఎన్నికల ఖర్చుకు...

సీనియర్ నాయకుడు బాల బుచ్చయ్య రూ. 50వేలు విరాళం

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి అసెంబ్లీ స్థానంలో పోటీకి దిగనున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎన్నికల ఖర్చు నిమిత్తం ఆ పార్టీ సీనియర్ నాయకుడు బాల బుచ్చయ్య రూ. 50వేలు విరాళం ప్రకటించారు. శనివారం సత్తుపల్లిలో జరిగిన ఆ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో బాల బుచ్చయ్య పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సమక్షంలో సభ్యుల కరతాళ ధ్వనుల మధ్య ఈ విరాళాన్ని బుచ్చయ్య ప్రకటించారు. పార్టీ తరపున పోటీచేసే అభ్యర్థికి బుచ్చయ్య విరాళం ప్రకటించడం పట్ల పోతినేని, నున్నాతో పాటు ఆ పార్టీ నాయకులు మాదినేని రమేశ్, పాండురంగారావు, శ్రీనివాస్, విఠల్‌రావులతో పాటు ఇతర ముఖ్య నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. పార్టీ తరపున ఏ ఎన్నికలొచ్చినా పోటీచేసే అభ్యర్థులకు ఆర్థికంగా సాయమందించడాన్ని బాల బుచ్చయ్య చేస్తూ వస్తున్నారు. బుచ్చయ్యను ఆదర్శంగా తీసుకొని పార్టీ అభ్యర్థుల ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు ఆర్థిక చేయూతను అందించాలని ఈ సందర్భంగా పోతినేని, నున్నా పార్టీ శ్రేణులను కోరారు.

వైరా ప్రాజెక్ట్‌కు సాగర్ జలాలు రప్పించండి

- ఎంపి నామాకు రైతుల మొర

నవతెలంగాణ-వైరా

వైరా ప్రాజెక్ట్ ఆయకట్టుకు తీవ్ర ప్రమాదం ఏర్పడిందని వెంటనే ఒక టిఎంసి నీరు విడుదల చేయించాలని ఆయకట్టు రైతులు శనివారం ఎంపి నామా నాగేశ్వరరావుకు మొర పెట్టుకున్నారు. వరి పంట చేతికి రావాలంటే ఇంకా రెండు తడులు అవసరం అని ఏ మాత్రం సమయం మించినా తీవ్రనష్టం వాటిల్లుతుందని వివరించారు. ప్రత్యేకముగా ఆటోలు, ఇతర వాహనాల్లో భారీగా తరలి వచ్చిన వైరా ఆయకట్టు రైతులు ఖమ్మంలోని ఎంపి నామ నాగేశ్వర రావు ఇంటికి వచ్చి వినతి పత్రం అందచేశారు. 25 వేల యకరాలు ఎండి పోయే పరిస్థితి ఉందని వాపోయారు. వెంటనే స్పందించిన ఎంపి నామ కలెక్టర్ తో మూడు సార్లు ఫోన్ లో చర్చ లు జరిపారు.అనంతరం ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ మురళీధర్ తోనూ మాట్లాడారు. నీళ్ల ఇబ్బంది ఉన్న పంటలను కాపాడాలని కోరారు. పెద్ద యెత్తున రైతులు వచ్చిన విషయం వివరించారు. అనంతరం ఎంపి నామ రైతులతో మాట్లాడుతూ పై నుండి నీళ్ల ఇబ్బంది ఉందని, అయినా ఉన్న పంట కాపాడే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఆదివారం కొత్తగూడెం ,ఖమ్మం సభలకు వచ్చే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలసి కొత్త గూడెం నుండి ఖమ్మం హెలికాప్టర్ లో వచ్చే సందర్భంలో సమస్య గురించి వివరిస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్ సిఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సీతారామ ప్రాజెక్టు ఒక్కటి పూర్తి అయితే వైరా ప్రాజెక్ట్‌కు నీటి సమస్య ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరం పూడి ప్రసాద్ రావు, చిత్తారు సింహాద్రి యాదవ్, తోట కూరి పిచ్చయ్య, చీకటి రాంబాబు, భాణాల కృష్ణమాచారి, తోటకూర రామయ్య, తాటి పూడి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



కాగా ప్రాజెక్ట్‌కు సాగర్ జలాలు విడుదల చేయాలని అఖిల పక్షం ఆధ్వర్యంలో ఎంఆర్‌ఓ, జిల్లా కలెక్టర్ విపి గౌతంకు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఆ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సాగర్ జలాలు విడుదలకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

సత్తుపల్లి అసెంబ్లీకి ఒకేఒక నామినేషన్ దాఖలు



- అలయన్స్ ఆఫ్ డెమొక్రాటిక్ రిఫామ్స్ అభ్యర్థినిగా

అంబోజు సుమలత దాఖలు

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి అసెంబ్లీ స్థానానికి శనివారం ఒకేఒక నామినేషన్ దాఖలైంది. అలయన్స్ ఆఫ్ డెమొక్రాటిక్ రిఫామ్స్ పార్టీ నుంచి అంబోజు సుమలత నామినేషన్ దాఖలు చేశారు. ఆమె తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోకచక్రవర్తికి అందజేశారు. కాంగ్రెస్ పార్టీనుంచి ఓ వర్గం నామినేషన్ వేస్తున్నట్లు సమాచారం అందినప్పటికి కొన్ని కారణాల చేత ఆగిందని, 9న నామినేషన్‌కు ఆ వర్గం నామినేషన్ వేస్తున్నట్లు తెలిసింది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఖమ్మం, మధిర, పాలేరు, వైరా, సత్తుపల్లి అసెంబ్లీ స్థానాలకు 10 నామినేషన్లు దాఖలయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ పత్రికలకు సమాచారమందించారు.

సీఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి

- ఈనెల 13 న బూర్గంపాడు మండలంలో సభ
- రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

నవ తెలంగాణ -బూర్గంపాడు

పినపాక నియోజకవర్గంలోని బూర్గంపాడు మండలంలో ఈనెల 13న ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి మీ ముందుకు వస్తున్న నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆయన కోరారు. ప్రజా ఆశీర్వా ద సభకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమా నులు, ప్రజా ప్రతిని ధులు, అనుబంధ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయగలరని ఆయన కోరారు.

కారుణ్య నియామకాల కారణ జన్ముడు కేసీఆర్

నవతెలంగాణ-మణుగూరు

కారుణ్య నియామకాల కారణజన్ముడు సంక్షేమ, ప్రదాత సీఎం కేసీఆర్ రుణాన్ని సింగరేణి కార్మికులు కారు గుర్తుపై ఓటు వేసి తీర్చుకోవాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పివి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏరియా ఉపాధ్యక్షులు ఊకంటి ప్రభాకర్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం, శనివారం వివిధ గనులలో జరిగిన పిట్ మీటింగ్లలో పాల్గొని మాట్లాడుతూ గులాబీ శ్రేణులు సైనికులుగా పని చేసి, రేగా కాంతారావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్మికులను కోరారు. ఈ సమావేశంకు రేగా, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత హాజరైనారు. ఈ సందర్భంగా వెంకట్రావు, రాజిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవుఫ్, వీర భద్రయ్య, కాపా శివాజి, యస్‌వియస్‌యన్ వర్మ, సిహెచ్ వెంకటేశ్వర రెడ్డి, బానోత్ కృష్ణ, అశోక్ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుండి కోరం కనకయ్య, మంగీలాల్ నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-ఇల్లందు

నామినేషన్ల రెండో రోజైన శనివారం టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామానికి చెందిన కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ తరపున రిటర్నింగ్ అధికారి కాశయ్యకు నామినేషన్ అందజేశారు. మరో కాంగ్రెస్ సీనియర్ నేత భూక్యా మంగీలాల్ నామినేషన్ అందజేశారు.

అశ్వారావుపేటలో ఒక నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-అశ్వారావుపేట



అశ్వారావుపేట నియోజక వర్గానికి నామినేషన్‌లు స్వీకరణ రెండో రోజు శనివారం ఒక నామినేషన్ దాఖలు అయినట్లు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ డా.పి.రాంబాబు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా మెచ్చా నాగేశ్వరరావును దొడ్డ శ్రీరామమూర్తి బలపరిచిన ఆయన నామినేషన్ పత్రాన్ని మెచ్చా తరుపున ఆయన సమీప బంధువు మెచ్చా రాము అందజేసినట్లు తెలిపారు. దీంతో నియోజక వర్గంలో మొదటి నామినేషన్‌గా నమోదు అయింది.

ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్‌కు బ్రహ్మాస్త్రాలు

- టీపీసీసీ మాజీ కార్యనిర్వహక అధ్యక్షులు, మీడియా కమ్యూనికేషన్ అధ్యక్షులు జెట్టి కుసుమ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం

ఆల్ ఇండియా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ గెలుపునకు బ్రహ్మాస్త్రాలు అని టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు, టిపీసీసీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ జెట్టి కుసుమ కుమార్ స్పష్టం చేశారు. శనివారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవనం)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు అనుకూలమైన గాలి వీస్తుందని రాహుల్ గాంధీ జోడో యాత్రతో అది సాధ్యపడిందని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రకటించిన ఐదు గ్యారెంటీలతో అధికారం సాధ్యపడిందని ప్రకటించిన విధంగానే ప్రమాణ స్వీకారం రోజునే ఐదు గ్యారంటీ అమలకు సంతకాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధిపై తెలంగాణ బీఆర్ఎస్ నేతలు తెలంగాణలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది వారి నీచ సంస్కృతికి నిదర్శనమని హితవు పలికారు. కాంగ్రెస్ పూర్తి చేసిన ప్రాజెక్టులను బిఆర్ఎస్ రీ డిజైన్ పేరుతో వేలకోట్ల స్కాములు చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసి అధికార ప్రతినిధి బొజ్జా సంద్యారెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, టీపిసిసి సభ్యులు మహ్మద్ జావేద్, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర మైనారిటీ నాయకులు రబ్బాని, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, మిక్కిలినేని నరేందర్, అబ్దుల్ ఆహాద్, గడ్డికొప్పుల ఆనంద రావు తదితరులు పాల్గొన్నారు.



కాలు కోల్పోయిన గిరిజనుడికి ఎస్సై సాయం

నవతెలంగాణ-కారేపల్లి



కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు మరో సారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన గిరిజనుడికి ఎస్సై పుష్పాల రామారావు ఆర్థిక సాయం అందించారు. సండ్రాళ్ల గూడెంకు చెందిన గిరిజనుడు జర్పుల పీక్లా గత నెల గుట్టకిందిగుంపు వద్ద మోటర్ సైకిల్‌ను ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలును కోల్పోయాడు. రెక్కాడితే డొక్కాడని పరిస్థితిలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న జర్పుల పీక్లాను శనివారం ఎస్సై పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయం చేశారు. పేదలు ఇబ్బందులలో ఉంటే తక్షణమే స్పందించే తత్వం ఉన్న ఎస్సై మండలం అనేక సేవా కార్యక్రమాలను చేపట్టుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

గిరీష్ చంద్ర స్మారక బహుమతులు

నవతెలంగాణ-పెనుబల్లి

మండలం వీఎం బంజర్ గ్రామానికి చెందిన చలమాల గిరీష్ చంద్ర 7వ వర్ధంతి సందర్భంగా పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు ప్రతి సంవత్సరం వచ్చే విధంగా మెరిట్ అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనిత అధ్యక్షతన జరిగిన స్మారక అవార్డులను గిరిష్ చంద్ర తండ్రి చలమాల నరసింహారావు ప్రథమ ద్వితీయ తృతీయ, కన్సోలేషన్ బహుమతులను పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖుల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ ఉమ ముఖ్యఅతిథిగా హాజరైనారు ఆమె మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు విద్యార్థిలు కష్టపడి ఇష్టపడి చదివి వారు తెలివితేటలను మంచిగా మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభయ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మెన్ చలమాల నరసింహారావు, రిటైర్ ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, అభయా లయన్స్ కార్యదర్శి ఈమని వెంకట్రావు, కళాశాల ప్రథమ విజేత సత్య అంకిత, ద్వితీయ బహుమతి షేక్ ఫైజల్, తృతీయ బహుమతి సిహెచ్ సతీష్, మానస కల్పన, నితీష్ సత్యసాయి సేవా సంస్థ ట్రస్టు జిల్లా అధ్యక్షులు సుధాకర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు భాస్కరరావు ఎం.సైదులు, సిహెచ్ గోపాల్ రావు, నాగు బండి వెంకటేశ్వరరావు వజినేపల్లి వెంకటేశ్వరరావు, విద్యార్థి సంఘ నాయకులు బెజవాడ సాయి శేషు చలమాల అఖిల్, కౌశిక్, పాల్గొన్నారు.



ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ తహసీల్దార్ కార్యాలయం సందర్శన

నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సంజీప్ కుమార్ కుమార్ పౌల్, అజయ్ లాల్ చంద్ సోనేజి శనివారం తాసిల్దార్ కార్యాలయం ను సందర్శించారు. ఏఆర్ఓ నామినేషన్లు ఎన్ని వచ్చాయి ఇప్పటివరకు వచ్చిన నామినేషన్లు ఎన్ని, వారికి వాహన అనుమతులు ఇచ్చారాని ఎఆర్ఐని ప్రశ్నించారు. వివరాలు తెలుసుకొని సంతృప్తి చెందినారు. అనంతరం ఎకౌంటింగ్ టీం కూడా కలిసిశారు.



ఇంటింట బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల ప్రచారం

నవతెలంగాణ-కారేపల్లి

వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపుకోసం కారేపల్లి మండలం గాంధీనగర్‌లో శనివారం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల మేనిఫెస్టో, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. బీఆర్ఎస్ గెలుపుతోనే సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని వారు తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి బానోత్ మదన్‌లాల్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బానోత్ కుమార్, మాలోత్ కిషోర్, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, బీఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, కర్లపూడి జయరాజు, జగటి నాగేశ్వరరావు, శుభోదన్‌రావు, కామలా నాగేశ్వరరావు, అబ్రహం, ఈసం పుల్లయ్య, ఈసాల వెంకన్న, రజిని, భాను తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిల్ స్వాధీనం, ద్విచక్ర వాహనం సీజ్

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరంలో వైఎస్సార్ కాలనీ, రైల్వే స్టేషన్ రోడ్, అగ్రహారం గేట్, బల్లేపల్లి ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించగా ముగ్గురు వ్యక్తుల వద్ద నుండి 26 ఫుల్ బాటిల్స్, 114 క్వార్టర్ బాటిల్స్, 11 బీర్ బాటిల్స్ తో పాటు, వీటి రవాణాకు ఉపయోగిస్తున్న స్కూటీ పెప్ స్కూటర్‌ను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు, ఖమ్మం వన్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ కె. రాజు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ మద్యం నిరోధానికి చర్యలు తీసుకుంటున్నామని, అలాగే ఫంక్షన్ హాల్స్, గోడౌన్లు, కోల్డ్ స్టోరేజ్ లు, గ్రానైట్ ఫ్యాక్టరీలు, ట్రాన్స్పోర్ట్ పాయింట్లలలో గత రెండు రోజులుగా తనిఖీలు నిర్వహించి సంబంధిత నిర్వాహకులను ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అక్రమ మద్యం నిల్వ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ మద్యం, గంజాయి, గుడుంబా, నల్ల బెల్లంకు సంబంధించిన సమాచారం ఉంటే 8712658841 మొబైల్ నంబర్ కు లేదా టోల్ ఫ్రీ నంబర్ 1800-425-2523 కు తెలియచేయాలని కోరారు.

నిరంతర సాధనే లక్ష్యాన్ని చేరువ చేస్తోంది

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

జూనియర్ న్యాయవాదులు నిరంతర సాధన ద్వారా చట్టాలను అధ్యయనం చేయడం ద్వారా లక్ష్యాన్ని చేరుకోవచ్చని కుటుంబ న్యాయస్థాన న్యాయమూర్తి ఎమ్. అర్చన కుమారి అన్నారు. శనివారం న్యాయసేవాసదన్‌లో జూనియర్ న్యాయవాదులకు చట్టాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్ద లక్ష్యలను నిర్దేషించుకోవాలని హితువుపలికారు. పరిస్థితులను వ్యక్తులను యధాతదంగా ఒప్పుకొని తమకు తాము సమయం కేటాయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జావీద్ పాషా, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.





గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్వర్యంలో గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ కె.వి కృష్ణారావు ఆధ్వర్యంలో తెలంగాణలో సామాజిక న్యాయం కోసం ఖమ్మం అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ రాపర్తి నగర్, బిసి కాలనీ, వివేకానంద కాలనీలలో గడపగడపకూ ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కరపత్రాన్ని పంచుతో వాటి గురించి డివిజన్లోని అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, ఉద్యమకారులు షేక్ మస్తాన్, బట్టు రాజేందర్, దాసరి శ్రీనివాస్, సాయి, ప్రణయ్, కామ ప్రభకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి ఫోను అందజేసిన ఎస్సై రఫీ

నవతెలంగాణ-మధిర

గత వారం రోజుల క్రితం మధిర మండలం దెందుకూరు ఎంపీటీసీ అల్లు అంకబాబు కుమారుడు అల్లు ప్రశాంత్ ఫోను పోగొట్టుకోవడంతో మధిర రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యగా మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రఫీ ట్రేస్‌అవుట్ చేసి చాకచక్యంగా ఈ ఫోన్‌ను కనుక్కొని సదరు పోను పోగొట్టుకున్న వ్యక్తికి శనివారం అందజేశారు. తమ ఫోనును కనుగొని అప్పగించినందుకు మధిర రూరల్ పోలీసులకు అంకబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.



ప్రలోభాలు పెట్టి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు

- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మిక్కిలి నరేంద్ర

నవతెలంగాణ-ఖమ్మం

తుపాకుల ఎలగొండ స్వామిని భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు ప్రలోభాలు పెట్టి బీఆర్ఎస్ లో చేర్చుకొన్నారని కాంగ్రెస్ నాయకులు మిక్కిలి నరేంద్ర ఆరోపించారు. శనివారం ఖమ్మంలోని తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుపాకుల ఎలగొండ స్వామిని భయభ్రాంతులకు గురిచేసి పార్టీలో చేర్చుకున్నారని, కానీ అది ఎంతసేపు పనికి రాలేదు ఎందుకంటే నీతి నిజాయితీ అనేది ఎప్పుడు వెన్నంటే ఉంటదిని, అది వెన్నులో వణుకు పుట్టించిందని, నీతికి ధర్మానికి కట్టుబడి ఉంటాం తుపాకుల ఎలగొండ స్వామి తను నమ్మిన గురువుని మర్చిపోలేక మళ్లీ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగిందన్నారు. మన ప్రజానీకం మన రజకులు అందరూ గమనించాలని, బెదిరిస్తే బెదిరే వాళ్ళు ఎవరూ ఉండరు అదిరిస్తే అదిరే వాళ్ళు ఎవరు ఉండరని గమనించాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సైదులు నాయక్, వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ చావా నారాయణరావు, తుపాకుల ఎలిగొండ స్వామి, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నిర్ణయంతో కంగుతిన్న కాంగ్రెస్

- మూడు ఉమ్మడి జిల్లాల్లో

గెలుపోటములను శాసించేదే కమ్యూనిస్టులే..

నవతెలంగాణ-వైరా

రాష్ట్రంలో రెండు సార్లు బీఆర్ఎస్ చేతిలో చావు దెబ్బతిని అధికారానికి దూరమైన కాంగ్రెస్ కమ్యూనిస్టులతో కలిసైనా అధికారంలోకి వస్తే బాగుండునని భావించిన ఆ పార్టీకు గుడ్ బై చెబుతూ కమ్యూనిస్టులు తీసుకున్న డైనమిక్ నిర్ణయంతో కాంగ్రెస్ అభిమానులు, పాతతరం కాంగ్రెస్ నాయకులు నిరాశకు గురయ్యారు. రాజశేఖర్ రెడ్డి లాంటి చరిష్మా కలిగిన నాయకుడు తెలుగుదేశం పార్టీని ఓడించి అధికారం చేపట్టటానికి బద్ద శతృత్వం కలిగిన కమ్యూనిస్టులతో పొత్తు పెట్టు కుని ఘన విజయం సాధించి 10 ఏళ్ల టిడిపిని అధికారానికి దూరం చేయటమే గాక తెలంగాణ విభజనతో తెలుగుదేశం రాష్ట్రంలోనే ఉనికిని కోల్పోయింది. రాజకీయాలలో ఇంతటి పెనుమార్పులను గమనించలేని స్థితిలో కాంగ్రెస్ లేదని కాదు కాని, టిక్కెట్లు రాని గ్యాంగులు అటూ ఇటూ పార్టీలు మారటంతో బలం పెరిగిందనే ఆహం కాంగ్రెస్ వ్యవహారిస్తుందని కాంగ్రెస్ శ్రేణుల్లో కొందరు



భావిస్తున్నారు. అంతేగాక బిఆర్ఎస్ పార్టీ బలాన్ని తక్కువగా అంచనా వేయటం మొదటికి మోసం వస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రం మొత్తం మీద ఎలా ఉన్నా ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో గెలుపోటములను ప్రభావితం చేయగలిగిన ఓటింగు కమ్యూనిస్టులు కలిగి ఉన్నారని, హెూరా హెూరీ పోరులో కమ్యూనిస్టుల ఓటింగ్ ఎంత ముఖ్యమో గమనించక పోవటం విచారకరమని, జిల్లాలో ముందుగానే 7 అసెంబ్లీ నియోజక వర్గాలకు సంవత్సరం కింద అభ్యర్థులను ప్రకటించి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు ప్రతిష్టకు పోవటం ఒక కారణమని కొందరు, కాంగ్రెస్ పార్టీగా గెలిచిన ఎమ్మెల్యేలు క్యూ కట్టి బిఆర్ఎస్‌లోకి వెళుతున్నా నిలువరించలేక పోయినా జిల్లా నాయకుడు కమ్యూనిస్టులు అడిగిన సీట్లలో ముందే అభ్యర్థులను ప్రకటించేలా చేసి పొత్తులకు విఘాతం కలిగించారని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకోవడం నష్టమని కాంగ్రెస్ ఒక సీటు నష్టపోతుందని సోషల్ మీడియాలో చెలరేగి పోవటం చూస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులుగా ఉన్న నాయకులు కొందరు సీపీఎం కు వైరా సీటు కేటాయించినా ఓట్లు వేయించలేమని, అందుకు కమ్యూనిస్టులు డబ్బు పంచలేరని, మా పార్టీ కూడా ఫలానా అభ్యర్థి అయితేనే మాకు డబ్బులు వస్తాయని చెప్పటం వారి దిగజారుడుతనాన్ని, కమ్యూనిస్టు వ్యతిరేకతకు నిదర్శనంగా ఉన్నది. అధికార బిఆర్ఎస్ పార్టీ 40 రోజుల క్రితం అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో ముందంజలో ఉంటే కాంగ్రెస్ అభ్యర్థులను నేటికీ ప్రకటించలేని దయనీయంలో ఉండటమేమిటని కూడా కాంగ్రెస్ వీరాభిమానులు నాయకత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు.



బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ఎంపీపీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

మండల పరిధిలోని అనంతోగు గ్రామ పంచాయతీ జిన్నెలగుడెం గ్రామంలో బారాస మేనిఫెస్టోతో స్థానిక ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి బారాస శ్రేణులతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించి, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అమూల్యమైన ఓటును తమ పార్టీకి మరోమారు వేసి బారాసను గెలిపించాలని అభ్యర్థించడం జరిగిందన్నారు. అలాగే మండలంలో ఎమ్మెల్యే రేగా కాంతారావు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించామన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వూకె భద్రం, పూసం ప్రసాద్, రఘు, రమేష్, పెనక రవి, సంతోష్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవులపై అవగాహన సదస్సు

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ బోనకల్ బ్రాంచ్ మేనేజర్ బోడ సీతారాములు బ్యాంకు ఖాతాదారులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలకు జీవనజ్యోతి, సురక్ష, ప్రమాద బీమా ఇన్సూరెన్సులు, అటల్ పెన్షన్ యోజన పథకాలపై అవగాహన కల్పించారు. రైతు రుణాలు సంవత్సరానికి ఒకసారి రెన్యువల్ చేపించుకోవాలని, బ్యాంకు ఖాతాదారులు, డ్వాక్రా మహిళలు తమ అప్పులు, పొదుపులు, గ్రామ బ్యాంకు మిత్రల దగ్గర డబ్బులను బ్యాంకులో వేసుకోవచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు బ్యాంక్ మిత్రులు చిలుక వరమ్మ, పొట్లకాయల వెంకటరమణ, ఖాతాదారులు, ప్రజలు, రైతులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

13న అశ్వారావుపేట రానున్న సీఎం కేసీఆర్

నవతెలంగాణ - అశ్వారావుపేట



ఎన్నికల ప్రక్రియ లో మొదటి అంకం అయిన నామినేషన్ లు ప్రక్రియ రెండో రోజు కు చేరిన నేపథ్యంలో అశ్వారావుపేట నియోజక వర్గం విజయావకాశాలు పై బీఆర్ఎస్ అధినేత,సిఎం కేసీఆర్ దృష్టి సారించినట్లు రూఢీ అవుతుంది. ఈ మేరకు ఆయన శనివారం హైద్రాబాద్ లో ముఖ్యులతో చర్చించి ఈ నెల 13 న అశ్వారావుపేట పర్యటనను ఖరారు చేసినట్లు సమాచారం అందిందని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి యు.ఎస్ ప్రకాశ్ తెలిపారు. దీంతో పార్టీ యంత్రాంగం సభా స్థలం,విజయవంతం చేయడానికి యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ రూపొందిస్తున్నారు.

అభ్యర్థుల ఖర్చులు కచ్చితంగా నమోదు చేయాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్ కుమార్ పాల్

నవతెలంగాణ-పాల్వంచ

అభ్యర్థుల ఖర్చులు కచ్చితంగా నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్ కుమార్ పాల్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేట నియోజకవర్గాల వ్యయ, ఎంసీఎంసి, ఆబ్కారీ, ఆదాయపు పన్ను శాఖ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు కచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలైన్స్ టీములు, వీడియో సర్వేలైన్స్, వీడియో పరిశీలన టీము, అకౌంటింగ్ టీము సభ్యులు ఆయా నియోజకవర్గాల్లో సమర్థవంతంగా తమ తమ బాధ్యతలను నిర్వర్తించేలా చూడాలని అన్నారు. ఎన్నికల వ్యయ ఖర్చులు పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన టీముల విధుల నిర్వహణ పర్యవేక్షణ బావుందని జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణలో టీములు బాగా చేస్తున్నాయని కితాబునిచ్చారు. ఎన్నికల్లో పోటీచేసే రాజకీయ పార్టీల అభ్యర్థుల ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీం, వీఎస్టి, వీవీటీలు నమోదు ప్రక్రియను చేపట్టాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల నిర్వహించే ర్యాలీలు, బహిరంగసభలు, సమావేశాలు, రోడ్లన్నింటిని వీడియో సర్వేలైన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియోలను పరిశీలించి వివరాలను అకౌంటెంట్ సభ్యులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిష్టర్లో నమోదు చేయాలని, అనంతరం పూర్తి వివరాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలన్నారు. ర్యాలీలు, సమావేశాల ద్వారా నిర్వహించిన పార్టీ, ప్రచార ఖర్చులు నిర్ణయించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలని, పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచార వ్యయ ఖర్చులు, వ్యయ అకౌంట్లు, రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నామినేషన్ వేసిన సందర్భంగా, ఎన్నికల అనంతరం పరిశీలన చేయనున్నారని అన్నారు. పరిశీలనకు మధ్య మూడు రోజుల వ్యవధి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అనుమతి తీసుకున్న వాహనాల కంటే ఎక్కువ



ఉపయోగించిన ఖర్చులు నమోదు చేసి అనుమతి రద్దు చేయాలన్నారు. ఒకరు అనుమతి తీసుకున్న వాహనం వేరే అభ్యర్థి ఉపయోగించరాదని, ఆ అభ్యర్థి వ్యయంలో ఖర్చు నమోదుచేసి అనుమతులు రద్దు చేయాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల ప్రకటనలు, జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యయ పరిశీలన నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, వేంకటేశ్వరరెడ్డి, ఎంసీఎంసి నోడల్ అధికారి, ఎంఎంసి నోడల్ అధికారి రుక్మిణి, ఆబ్కారి నోడల్ అధికారి జానయ్య, ఆదాయపు పన్ను నోడల్ అధికారి సింధు, కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేట నియోజకవర్గాల సహాయ వ్యయ నోడల్ అధికారులు, ఎఫ్ఎస్టీ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూడున్నర దశాబ్దాలుగా ప్రజాప్రతినిధిగా

- జిల్లాకు తొలి జడ్పీ చైర్మన్
- మరోమారు ఆశీర్వదించండి
- కాంగ్రెస్ పార్టీగా నామినేషన్

దాఖలు చేసుకున్న కోరం కనకయ్య

నవతెలంగాణ-ఇల్లందు

ప్రస్తుత జడ్పీ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ పేర నామినేషన్ దాఖలు చేసుకున్న కోరం కనకయ్య నియోజవర్గంలో మూడున్నర దశాబ్దాలుగా ప్రతినిధిగా వివిధ పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేశారు.

బయోడేటా

సెప్టెంబర్ 8, 1962లో జన్మించారు.

తల్లిదండ్రులు కోరం పుల్లయ్య, సింగమ్మ దంపతులకు రెండవ సంతానం. కోయగూడెం (గ్రామం), టేకులపల్లి మండలం. విద్యార్హత ఇంటర్మీడియట్, ఐటీఐ (డీజిల్ మెకానిజం)కుటుంబ నేపథ్యం పూర్తిగా వ్యవసాయాధారిత కుటుంబం.

రాజకీయ అరంగేట్రం 1987లో

మొట్టమొదటి సారిగా బేతంపూడి సొసైటీ డైరెక్టర్ గా ప్రజల చేత ఎన్నికకాబడి, 1990 నుంచి1994 వరకు ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి గిరిజన, ఆదివాసీ ప్రజలు పండించిన పంటలు దళారీల దోపిడీకి గురవ్వకుండా కాపాడి అటు రైతుల్లో, ఇటు జిల్లా మార్కెట్ కమిటీ అధికారుల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. అనంతరం 1995 సంత్సరంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో టేకులపల్లి జెడ్పీటీసీగా భారీ మెజారిటీతో విజయం సాధించి,రైతుల సౌకర్యం కోసం మండలంలో అనేక డొంక రోడ్లకు మరమ్మతులు చేపట్టి మండల రైతుల, ప్రజల మన్ననలు పొందారు. 2004లో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా రంగంలోకి దిగి 21,000 వేల ఓట్లు రాబట్టటంతో, 2009 సార్వత్రిక ఎన్నికల్లో దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి స్వయంగా పిలిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచినా, స్వల్ప తేడాతో ఓటమి పొందారు. 2014 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. నియోజకవర్గ అభివద్ధి కోసం ముఖ్య అనుచరుల ఒత్తిడి మేరకు తెరాస పార్టీలో చేరిన నాటినుంచి పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందు నియోజకవర్గ రూపు రేఖలు మార్చడంలో సఫలం అయ్యారు. 2018 సార్వత్రిక ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైనా, 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టేకులపల్లి మండల జెడ్పీటీసీ గా భారీ మెజారిటీతో విజయం సాధించడమే కాకుండా,నూతనంగా ఏర్పడ్డ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తొలి జిల్లా పరిషత్ చైర్మన్ గా నియమితులు కావడంతో, తనకు కేటాయించిన నిధులతో జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు అభివృద్ధి



పనులకు తనవంతు సహాయం సహకారాలు అందజేశారు.

మీవాడిగా వస్తున్నా మరోమారు ఆశీర్వదించండి

తనకు రాజకీయ జీవితం ప్రసాదించిన టేకులపల్లి మండలంతో పాటుగా ఇల్లందు నియోజకవర్గానికి మరింత సేవ చేయాలనే కృత నిశ్చయంతో ఉన్న తనను ప్రజలు మరోమారు ఆశీర్వదించాలని జడ్పీ చైర్మన్ కోరం కనుకయ్య నియోజవర్గ ప్రజలను కోరారు.

అరాచకమో, అభివృద్ధో మీ స్వీయ అనుభవంలోనే ఉంది

• మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరంలో అరాచక పరిపాలన జరిగింది అంటు కాంగ్రెస్ అభ్యర్థి వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని, ఇక్కడ అరాచకం జరిగిందో.. అభివృద్ధి జరిగిందో మీ స్వీయ అనుభవంలోనే ఉందని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం నగరంలోని 53వ డివిజన్ లో బెల్లం సుజాత అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో అయన మాట్లాడారు. ఖమ్మంలో ఎం జరిగిందో చెప్పడానికి అసలు ఈ పెద్ద మనిషి ఖమ్మంలో ఏనాడైన ఉంటే కదా తెలిసేదన్నారు. గడచిన ఆయన 40ఏళ్ల రాజకీయ జీవితంలో గెలిచిన ఇక్కడ లేడు.. ఓడినా ఇక్కడ లేడు.. ఉంటే హైద్రాబాద్ లేదంటే సత్తుపల్లి అని అన్నారు. నేటి వరకు మా కుటుంబం ప్రజల వద్ద ఏమీ ఆశించి రాజకీయం చేయలేదని, ప్రజా జీవితంలో ఓడినా ఇక్కడే ఉన్నాం.. గెలిచినా ఇక్కడే ఉన్నామని స్పష్టం చేశారు. 40 సంవత్సరాల మీ రాజకీయ జీవితం అని గర్వంగా చెప్తున్నారు కదా.. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే వరకు ఇన్నేళ్లు గడచిన ఇంకా జిల్లా అన్ని రంగాల్లో వెనుకబాటు తనంలో ఎందుకు ఉందన్నారు. అంటే మీరు ఈ జిల్లాకు ఏమీ చేయలేదు అని ఒప్పుకుంటున్నారా.. ఎందుకు పనికిమాలిన మాటలు చెప్పు ప్రజలు మోసం చేసి అధికారాన్ని



దక్కించుకావడానికే కదా అని ప్రశ్నించారు. ఇక్కడ మా కుటుంబం మమత ఆసుపత్రిని స్థాపించి మమతను జనతాగా మార్చి లక్షల మంది పేద ప్రజల ఆరోగ్యం కోసం నిలబడిన విషయం జిల్లా ప్రజలకు తెలుసునని చెప్పారు. ఇక్కడ గతంలో నా చేతుల్లో ఓడిపోయి మూలకు కూర్చున్న నిన్ను మంత్రిని చేసింది కేసీఅర్ అని, ఆ మాత్రం జ్ఞానం లేకుండా వారికి కూడా వెన్ను పోటు పొడిచి నేడు దర్జాగా కాంగ్రెస్ నుండి మళ్ళీ పోటీకి దిగావ్..ఖమ్మం ప్రజలు వెళ్లగొడితే పాలేరు పోయావ్.. అక్కడ కూడా వెళ్లగొట్టారు.. మళ్ళీ ఇక్కడ చేరుకున్నావ్.. కేవలం పదవి మీద వ్యామోహం తప్ప మీ 40 ఏళ్ల చరిత్రలో ఏనాడైనా ప్రజా సమస్యల పైన పోరాడిన సందర్భాలు ఉన్నాయా.. అసలు జైతెలంగాణ అన్నావా.. అన్న వాళ్ళను జైల్‌కు పంపించావు అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మీకు ఏం తక్కువ చేసిందని, ఎం పదవులు ఇవ్వలేదు..? మీకు వచ్చిన అన్ని అవకాశాలు వేరే వాళ్లకు రాలేదు అన్నారు. 2018 ఎన్నికల్లో ఇక్కడ కేసీఅర్ ప్రజా ఆశీర్వాద సభ పెట్టిన నాడు చెప్పారు.. ఇక్కడ పువ్వాడ అజయ్‌ని గెలిపిస్తే పువ్వుల్లో పెట్టుకుని చూసుకుంటాడు అని అన్నారు.. నాకు రామ్ (కేటీఆర్) ఎంతో అజయ్ కూడా అంతే అని ఆనాడు చెప్పారు. వారు నాడు చెప్పిన విధంగానే నేను గెలిచిన వెంటనే మంత్రి పదవి ఇచ్చి.. ఇక్కడ రూ.3,500 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే రూ.2,500 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేయడం జరిగిందని, ఇంకా రూ.1500 కోట్లకు శంకుస్థాపన చేశాం వాటిని కూడా ప్రజల కోసం ఖర్చు చేస్తామన్నారు. ఇక్కడ కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారికి ఉన్న అవగాహన 40ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న వాళ్లకు లేకపోవడం విచారకరమన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆదరణ చుసి తట్టుకోలేక విచక్షణ కోల్పోయి ఆరోపణలు చేస్తున్నారని, ఏదో ఏదో మాట్లాడి ప్రజలను తప్పు దోవ పట్టించాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని, బిఆర్ఎస్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మెన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, బొడేపుడి వీరయ్య బాబు, అవిరినేని శేషయ్య, ఆళ్ళ సాంబశివరావు, పోట్ల శ్రీకాంత్, బత్తుల మురళీ, తాళ్లూరి దిలీప్ చౌదరి, గుప్తా, మేకల సుగుణరావు, మేదరమెట్ల స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి

బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్ రాజు

నవతెలంగాణ-మధిర



మళ్లీ అధికారంలోకొచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంమేనని, కారు గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి అని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు కోరారు. శనివారం మధిర మున్సిపాలిటీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరీ సహకారంతో మధిర మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసుకుందాం, తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలందరికీ రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తాం, కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా కింద రూ.5 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తాం, సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలందరికీ రూ.3 వేలు జీవన భృతి అందిస్తామని, ఈ ఎన్నికలు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మల్లు సూర్య విక్రమాదిత్య ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మధిర



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మధిర పట్టణంలో రామాలయం రోడ్ నందు మల్లు భట్టి విక్రమార్క తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండర్‌ను 500 రూపాయలకే అందిస్తామని, ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీ అందిస్తుందన్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలియజేశారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

పువ్వాడ గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతున్న కార్పొరేటర్

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 39వ డివిజన్‌లోని స్థానిక కార్పొరేటర్ మడూరి ప్రసాద్‌తో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కలిసి పువ్వాడ గెలుపు కోసం శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 39వ డివిజన్ అంతట వాల్ పోస్టర్స్, ఇంటి డోర్ స్టిక్కర్లు అంటించి ఖమ్మం నియోజవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ కి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ మడూరి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మహబూబుఅలీ, సయ్యద్ సాజిద్, రచ్చ రామారావు వాసు, రామారావు, పండిత్, రాపోలు విజయలక్ష్మి వాణి, సరిత, గౌరీ లక్ష్మి, కళ్యాణి, రమణ, త్రివేణి, సౌమ్య, భారతి, తదితరులు పాల్గొన్నారు.

కొట్టారన్న అవమానంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఎర్రుపాలెం

తన పైన ఇద్దరు వ్యక్తులు దాడి చేసి కొట్టారన్న అవమాన భారంతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన మంద శ్రీను (45) అనే వ్యక్తి గురువారం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మెరుగై న వైద్య సేవల నిమిత్తం హాస్పటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. మంద శ్రీను అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం సాగించే వాడు. అదే గ్రామానికి చెందిన నాగబోయిన కాలేశ్వరరావు, కోటా సురేష్ అనే ఇద్దరు వ్యక్తులు శ్రీనుతో గొడవ పడి అతనిని విచక్షణా రహితంగా కొట్టడంతో కొట్టారనే మన స్థాపం చెందిన శీను గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని ఎస్సై తెలిపారు. పురుగుల మందు తాగాడు అన్న సమాచారం తెలుసుకున్న కుటుంబ స భ్యులు హాస్పటల్‌కు తరలించగా మెరుగైన చికిత్స అందిస్తుండగా వ్యక్తి మృతి చెందాడని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు సురేష్ తెలియ జేశారు. దర్యాప్తు చేసిన అనంతరం ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకొని రిమాండ్(జైలు) కు పం పించినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ గాలికి బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం

• పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నేలకొండపల్లి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి విపరీతంగా వీస్తుందని ఈ సునామీలో బిఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు కొట్టుకునిపోయి సముద్రంలో కలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం పార్టీ నాయకులు వెన్నపూసల సీతారాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు ఏమరపాటుగా ఉండొద్దని ప్రతి ఓటు పోల్ చేయించడంలో అత్యంత బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న మళ్లీ ఐదేళ్లు ఎదురుచూడాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలతో పేదలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను ఏడాదిలోపే అందిస్తామన్నారు. గ్రామీణ స్థాయిలో కార్యకర్తలు నాయకుల మధ్య ఎటువంటి అరమరికలు లేకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు రాత్రింబవళ్లు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభ్యర్థులు డబ్బు రాజకీయాలతో ఓటర్లను ప్రలోభపెట్టి గెలుపు కోసం కలలు



కంటున్నారని, వారి కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. మమ్ములను గెలిపించే బాధ్యత మీ మీదనే ఉందని గెలిచాక మీ అభివృద్ధితో పాటు మీ గౌరవం నిలబెట్టే బాధ్యతలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు ఒక పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుగా భావించి మీ ఇంట్లో శుభకార్యం జరిగితే దాని విజయవంతం కోసం ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తారో అదేవిధంగా ఈ ఎన్నికల్లో మా గెలుపు కోసం పనిచేయాలన్నారు. అనంతరం మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ హయాంలో జరుగుతున్న విధ్వంసకర విధానాలకు విసుగుచెంది రాహుల్ గాంధీ సోనియా గాంధీల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు పార్టీ శ్రేణులు మమ్ములను మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానించి అక్కున చేర్చుకున్న మీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. మా ఇద్దరి గతం ఏంటో మీ అందరికీ తెలిసిందే అన్నారు. పాలేరులో తుమ్మలకు ముందు తుమ్మల తరువాత ఎలా ఉందో మీ కళ్ళ ముందే సాక్షాత్కరిస్తుందన్నారు. అటువంటి మా ఇద్దరి భవిష్యత్తు నిర్ణయించే అవకాశం మీకు వచ్చిందన్నారు. ఆ బాధ్యతను తూచా తప్పకుండా ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేసే మమ్ములను గెలిపించాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలు సైతం మనతో కలిసి వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మీ భవిష్యత్తు మీ బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించే బాధ్యతలు మేము తీసుకొని మీ గౌరవాన్ని నిలబెడతామన్నారు. అనంతరం నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, వివిధ గ్రామాలకు చెందిన అధికార పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు రాయల నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మానుకొండ రాధా కిషోర్, సాధు రమేష్ రెడ్డి, శాఖమూరి రమేష్, నెల్లూరు భద్రయ్య, కొడాలి గోవిందరావు, కొమ్మూరి నరేష్, వేగినాటి లక్ష్మీ నరసయ్య, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, జర్రిపోతుల అంజని, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు చూసి ఓట్లు వేయండి

• బీఆర్ఎస్ ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ

నవతెలంగాణ-కామేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలును చూసి ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు హరిప్రియ అన్నారు. మండల పరిధిలోని కొత్త లింగాల, గోవిందరాల, గరిడేపల్లి, బర్లగూడెం, పొన్నెకల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా ఘన స్వాగతం పలికారు. మహిళలు కోలాటం, నృత్యాలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించామన్నారు. ప్రతి ఒక్కరు అభివృద్ధిని చూసి తమకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. భారీగా గ్రామాల్లో కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ



సునిత, బిఆర్ఎస్ మండల అద్యక్షులు ధనియాల హన్మంతరావు, రైతు సమన్వయ సమితి మండల అద్యక్షులు ఆంతోటి అచ్చయ్య రాందాస్, సర్పంచులు బొడ్డుకాంతమ్మ, బానోతు రవి, మూడు రాధా శ్రీనివాస్, లక్ష్మణ్ చౌదరి, నాయకులు రాయల చిన్న వెంకటేశ్వర్లు, ఎడ్లపల్లి బాబు, బోడ రాంజీ నాయక్, ధరావత్ వీరన్న, కృష్ణారెడ్డి, రాందాసు, అజ్మీర రాజు నాయక్, హనుమ, భీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సీపీఐ(ఎం) అభ్యర్థుల గెలుపే అభివృద్ధికి మలుపు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం

జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించడం ద్వారా మాత్రమే ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. శనివారం సీపీఐ(ఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ, బీవీకే కమిటీ ఆధ్వర్యంలో నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు మంచికంటి పంక్షన్ హల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కావాలని సుదీర్ఘ పాదయాత్ర చేసింది సీపీఐ(ఎం) మాత్రమే అని, నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేయాలని తీవ్ర ఆందోళనలు చేసింది సీపీఐ(ఎం) తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలో 30 సంవత్సరాలకుపైగా ఎటువంటి అవినీతి లేకుండా, అక్రమాలు, అరాచకాలు లేకుండా నిజాయితీ పరిపాలన చేసి ప్రజా సమస్యలు పరిష్కారం చేసిన ఘనత సీపీఐ(ఎం)కే దక్కిందన్నారు. ఖమ్మం నగరంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆమరణదీక్ష ఆనాడు చేసి పేదలకు వేల ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో పార్టీ చురుకైన పాత్ర నిర్వహించిందని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించామని గుర్తుచేశారు. ఈనెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకి ఓటు వేసి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, నాయకులు వై. శ్రీనివాసరావు, పి. ఝాన్సీ, బోడపట్ల సుదర్శన్, పి.సుబ్బారావు, శివనారయణ, ఆఫ్జల్, శవాసిరెడ్డి వీరభద్రం, పి.వాసు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించనున్న కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లను రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎన్నికల సమన్వయకర్త చైర్మెన్ ఆర్జేసి కృష్ణ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయా ఏర్పాట్ల పనులను శనివారం పరిశీలించారు. వేదిక, సీట్టింగ్, పార్కింగ్, సభకు వచ్చి వెళ్ళే మార్గం, ప్రజలు కిక్కిరిసిపోకుండా ఉండేందుకు విశాలమైన మార్గం తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఏక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, తోపులాటలు లేకుండ తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, డీసీసీబీ చైర్మెన్ కురాకుల నాగభూషణం, ఏఎంసీ చైర్మెన్ దోరేపల్లి శ్వేత, జహీర్ అలీ, టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



పదేండ్లుగా జిల్లాకు ఏం చేశారని వస్తున్నారు

కేసీఆర్ ఖమ్మం పర్యటనపై మహమ్మద్ జావేద్ లేఖ

నవతెలంగాణ-ఖమ్మం

జిల్లాకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని జిల్లా పర్యటనకు ముఖ్య మంత్రి కేసీఆర్ వస్తున్నార కాంగ్రెస్ ని నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్ పలు ప్రశ్నలతో సీఎం కేసీఆర్‌కు శనివారం లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలుగా తెలంగాణ ప్రజలను మోసం చేసిన కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రావాలని తహతహలాడుతున్నారని విమర్శించారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన బీఆర్ఎస్ అధినేత మళ్ళీ ఏ మొఖం పెట్టుకొని జిల్లాకు వస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు పంపిణీ చేశాకే ఓట్లు అడుగుతా అన్నా మీరు ఇవాళ ఓట్లు ఎలా అడుగుతారు అని ప్రశ్నించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ లేదు, దళిత బంధు పంపిణీలో అవినీతి, బీసీ రుణాలు, మైనార్టీ రుణాలు, గృహలక్ష్మి ఇవన్ని ఎలక్షన్ కోసం ప్రకటించిన కార్యక్రమాలు తప్ప కేసీఆర్‌కు నిజంగా పేదలపై ప్రేమ లేదని ఎద్దేవా చేశారు. జిల్లాకు పువ్వాడ అజయ్ చేసిన అభివృద్ధి కూడా శూన్యమని స్పష్టం చేశారు. ఈ పదేండ్ల కాలంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి చేయని అక్రమాలు లేవని విమర్శించారు. జిల్లాలో అంతో ఇంతో అభివృద్ధి జరిగిందంటే అది తుమ్మల నాగేశ్వరరావు హయంలోనే జరిగిందని గుర్తు చేశారు. గత ఎన్నికల హామీలను విస్మరించిన బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



బీఆర్ఎస్‌కి మూకమ్మడి రాజీనామాలు

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

మండల పరిధిలోని మేకల తండా గ్రామపంచాయతీ శివారు కుక్కల తండా గ్రామంలో సుమారు 70 కుటుంబాలు శనివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తండా గ్రామాలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించలేదని తండాలంతా అస్తవ్యస్తంగా ఉన్నాయని ఒక కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే తండాలో అభివృద్ధి చెందుతూనే నమ్మకంతో సుమారు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు జై భీమ్ ఎస్టి పాలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ బానోతు రమేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి. బద్రు, బి .మంగు బాపు తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేసిన పొంగులేటి ప్రసాద్‌రెడ్డి

నవతెలంగాణ-ఖమ్మం

కాంగ్రెస్ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తరపున ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వరికి, ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ ప్రతులు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, జిల్లా నాయకులు బైరు హరినాథబాబు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడిత్యా పెట్రామ్‌నాయక్ ఉన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు ప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. పాలేరు ప్రజలు శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించుకోబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 9వ తేదీన పొంగులేటి శీనన్న పాలేరు ఎన్నికల కార్యాలయానికి వచ్చి స్వయంగా తన నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు.

మధిరలో రెండవ రోజు రెండు నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-మధిర

తెలంగాణ వ్యాప్తంగా జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం ప్రారంభంకాగ, మధిర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి మొదటిరోజు ఎలాంటి నామినేషన్లు నమోదు కాలేదు. రెండవ రోజు శనివారం స్వతంత్ర అభ్యర్థిగా బీఆర్ఎస్ తిరుగుబాటు అభ్యర్థి, తెలంగాణ ఉద్యమకారుడు బొమ్మల రామ్మూర్తి, పిరమిడ్ పార్టీ అభ్యర్థి బలవంతపు కళ్యాణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిట్నర్నింగ్ అధికారి గణేష్ నామినేషన్లు స్వీకరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం అవినీతిమయం..

ప్రజాధనం వృథా...

- కల్వకుంట్ల కుటుంబానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎం
- కాంట్రాక్టర్లకు డబ్బులు దోచుకోవటానికి, కల్వకుంట్ల ఫ్యామిలీ తినటానికి కాళేశ్వరం
- కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేసిన ప్రాజెక్టులు చెక్కుచెదరలేదు
- విలేకరుల సమావేశంలో మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-ముదిగొండ

లక్ష కోట్ల నిధులతో బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగుకు చుక్క నీరు అందకుండా అవినీతిమయం చేసి ప్రజాధనాన్ని వృధా చేసిందని సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలపరిధిలో ధనియాలగూడెంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు కల్వకుంట్ల ఫ్యామిలీకి ఎటీఎంగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ లక్ష కోట్ల నిధులు గోదావరి పాలు చేసి, బ్యారేజీలో నీళ్లు నిల్వ ఉంచడానికి, సరఫరా చేయటానికి వీలు లేకుండా చేశాడని, కేసీఆర్ విధానాలపై ఆయన మండిపడ్డారు. జాతి సంపద లక్ష కోట్లను లక్షణంగా మింగేసారన్నారు. బీఆర్ఎస్, బిజెపి కలిసికట్టుగా ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు దోపిడీ చేశారన్నారు. దేశంలోని అతిపెద్ద అవినీతిపరుడు కేసీఆర్ అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నాణ్యత లేకుండా నిర్మాణం చేయటంతో కుంగిపోయాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పిల్లర్స్ ఒరిగిపోయేయాన్నారు. ప్రాజెక్టును సందర్శించకుండా పోలీస్ బలగాలను అక్కడ ఉంచటం ఏమిటనే ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టులో అవినీతి జరిగిందని అధికారికంగా చెప్పిన ఎందుకు స్పందించడం లేదని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుపై విచారణ చేసి జాతి ప్రజలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ ప్రాజెక్టు సేఫ్టీ అధారిటీ కమిటీ ప్రాజెక్టు నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని నివేదిక ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేసిన నాగార్జునసాగర్, శ్రీరామ్ సాగర్, శ్రీపాద యల్లంపల్లి బ్యారేజీలు దశాబ్దాలుగా సాగునీరు అందిస్తూ చెక్కుచదరలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలను ఎత్తుచూపుతో ప్రజలకు తెలియజేయాలన్నారు. రానున్న కాలంలో ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తెలంగాణ సమాజానికి తెలియజేసేందుకు పర్యటిస్తామనిపేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, భద్రారెడ్డి, పుల్లారెడ్డి, మల్లెల అజయ్‌కుమార్, ధర్మనాయక్, మహమ్మద్ అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.



మీలో ఒకడిగా ఉన్నా ఆదరించండి

- బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర

నవతెలంగాణ-వేంసూరు

15 సంవత్సరాల పాటు మీలో ఒకడిగా ఉంటూ కష్టసుఖాల్లో తోడుగా ఉన్న మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం మర్లపాడు, వేంసూరు, ఎర్రగుంట, అమ్మపాలెం, సత్యనారాయణపురం, బిరపల్లి, లింగపాలెం, భీమవరం గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధిని చూడండి ఆదరించండి మాయమాటలతో మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మితే మోసపోయినట్లేనన్నారు. లింగపాలెం భీమవరం గ్రామాల్లో మహిళలు హారతులు, కోలాట ముత్యాలతో స్వాగతం పలికారు, ప్రచారంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, మందపాటి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ శంకర్ రెడ్డి, ఎర్ర రమేష్, గరిగంటి రాంబాబు, ఎండి.పైజుద్దీన్, గుత్తా శ్రీను, మందపాటి వేణుగోపాల్‌రెడ్డి, నూనె హరిబాబు, రావూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగరంలోని స్థానిక 27వ డివిజన్ నుండి మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు, డివిజన్ నాయకుడు వల్లూరి తిరుపతిరావు అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి సంతోష్, రాగవయ్య, సాంబశివరావు, వీరు, గోపి, రామకృష్ణ, గణేష్, రమణ, అభి, పండులు బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పువ్వాడ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గెలుపు కోసం పని చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగు శ్రీను, పల్లి ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



11వ సారి

అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం

కొత్తగూడెంలో హస్తానిదే పై చెయ్యి

- ద్వితీయ స్థానంలో టీడీపీకి పట్టం
- 7 సార్లు కాంగ్రెస్, 3 సార్లు టిడిపి, సీపీఐ, జనతా, పీడీఎఫ్, టీఆర్ఎస్ ఒక్కొక్కసారి గెలుపు
- తొలి కమ్యూనిస్ట్ ఎమ్మెల్యే కూనంనేని
- వామపక్షాల ఓట్లే కీలకం

నవతెలంగాణ-పాల్వంచ

రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి విడిపోయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం నియోజకవర్గం 11వ సారి ఎన్నికలకు సిద్ధమైంది. తొలుత 1957లో పాల్వంచ నియోజకవర్గంగా 1972 వరకు ఉన్నప్పుడు నాలుగు సార్లు ఎన్నికల జరగగా మూడుసార్లు కాంగ్రెస్, ఒకసారి సిపిఐ అభ్యర్థులు గెలుపొందారు. 1978లో కొత్తగూడెం నియోజకవర్గం రూపాంతరం తర్వాత పది సార్లు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ నాలుగు సార్లు విజయం సాధిస్తే మూడుసార్లు టిడిపి ఒకసారి జనతా మరొకసారి సిపిఐ, టీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. మొత్తానికి 14 సార్లు ఎన్నికలు జరిగితే ఏడు సార్లు కాంగ్రెస్ పార్టీకే ఓటర్లు నియోజకవర్గంలో ఆదరించారు ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో విజేతలు పరిణామాలపై నవతెలంగాణ ప్రత్యేక కథనం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏకైక జనరల్ సీట్ కొత్తగూడెం నియోజకవర్గం 11వ సారి ఎన్నికలకు సిద్ధమైంది. మొత్తం ఓటర్లు 2,36,903 ఉండగా పురుషులు 1,14,995 మహిళలు 1,21,886 ట్రాన్స్ జెండర్స్ 22 ఉండగా సర్వీస్ ఓటర్లు 160 ఓట్లు ఉన్నాయి. మొత్తం 225 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగనుంది. నియోజకవర్గంలో పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలతో ఏజెన్సీ మైదాన ప్రాంతాల కలయిక ఉంది. పారిశ్రామిక ప్రాంతం చైతన్యవంతమైన నియోజకవర్గం కావడం ఉద్యోగ, ఉపాధ్యాయులు కార్మికుల ఓటు శాతం అధికంగా ఉండడం రెండు మున్సిపాలిటీలు ఉన్న నియోజకవర్గం వ్యాపార విద్య వైద్య రంగాలు అధికంగా కలిగి ఉన్న ప్రాంతం కావడంతో పోటీ తీవ్రతరంగా ఉంటుంది.

పాల్వంచ నియోజకవర్గంలో గత ఎన్నికల ఫలితాలు చూస్తే 1957 ఆనాడు కాంగ్రెస్ అభ్యర్థిగా కె.సుదర్శన్ రావు పిడిఎఫ్ పార్టీ అభ్యర్థి పర్స సత్యనారాయణపై గెలుపొందారు. 1962లో సీపీఐ అభ్యర్థిగా పరస సత్యనారాయణ, కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కేబి రావుపై గెలుపొందారు. 1967లో కాంగ్రెస్ పార్టీ తరపున పోనుగంటి పిచ్చయ్య, పర్స సత్యనారాయణ పై గెలుపొందారు. 1972లో కాంగ్రెస్ పార్టీ నుంచి చేకూరి కాశయ్య పోటీ చేయగా సిపిఐ అభ్యర్థిగా ఎం.కొమురయ్య పై గెలుపొందారు. కొత్తగూడెం నియోజకవర్గం ఏర్పడిన తర్వాత 1978లో చేకూరి కాశయ్య జనతా పార్టీ పోటీ చేసి వనమా వెంకటేశ్వరరావు (కాంగ్రెస్)పై విజయం సాధించారు. 1983లో కోనేరు నాగేశ్వరరావు టిడిపి తరపున పోటీచేసి చేకూరి కాశయ్య (కాంగ్రెస్)పై విజయం సాధించారు. 1985లో కోనేరు నాగేశ్వరరావు టిడిపి పార్టీ నుంచి పోటీ చేసి పి సుధాకర్ రెడ్డి (కాంగ్రెస్)పై గెలుపొందారు. 1989లో జరిగిన మద్యంతర ఎన్నికల్లో టీడీపీ నుంచి కోలే నాగేశ్వరరావు పై కాంగ్రెస్ నుంచి వెంకటేశ్వరరావు పోటీ చేసి గెలిచారు. స్వయంగా ఎన్టీ రామారావు నియోజకవర్గంలో ప్రచారం చేసిన ప్రజలు మాత్రం కాంగ్రెస్‌పై వైపే మొగ్గు చూపారు. 1994లో కోనేరు నాగేశ్వరరావు టిడిపి నుంచి పోటీ చేసి వనమా వెంకటేశ్వర్ రావు (కాంగ్రెస్)పై గెలుపొందారు. 1999 వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి నాగవాణి (టిడిపి) పై విజయం సాధించారు.



2004లో వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి కోనేరు నాగేశ్వరావు(టిడిపి)పై విజయం సాధించారు. 2009లో టిడిపి మద్దతుతో సిపిఐ పార్టీ అభ్యర్థిగా కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన వనమా వెంకటేశ్వరరావు పై విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో తొలిసారిగా ఇప్పటి టిఆర్ఎస్ అభ్యర్థిగా జలగం వెంకట్రావు పోటీ చేయగా వనమా వెంకటేశ్వరరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై పోటీ చేసి ఓడిపోయారు.

తెలంగాణ సెంటిమెంట్తో ప్రజలు టిఆర్ ఎస్ అభ్యర్థి జలగం వెంకట్రావుకు పట్టం కట్టారు. ఆ తరువాత 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి తిరిగి వనమా వెంకటేశ్వరరావు టీఆర్ఎస్ నుంచి జలగం వెంకట్రావు లో పోటీ పడగా కేవలం రెండు శాతం ఓట్లు మెజార్టీతో వెంకటేశ్వరరావు విజయం సాధించారు. ఆ తర్వాత వనమా టీఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. ఈసారి ఎన్నికల్లో ప్రజలు ఎటువైపు మొగ్గు చూపుతారా దానిపై వేచి చూడాల్సిన అవసరం ఉంది. కాగా నియోజ కవర్గంలో వామపక్ష ఓట్లు కీలకంగా మారాయి.



2వ రోజు 7 నామినేషన్ దాఖలు

- ఆదివారం ప్రభుత్వ సెలవు
- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా

నవతెలంగాణ-పాల్వంచ

5న ఆదివారం ప్రభుత్వ సెలవు అయినందున నామినేషన్లు స్వీకరించబడవని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. 6వ తేదీ సోమవారం నుండి 10వ తేదీ వరకు యధావిధిగా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరిస్తారని చెప్పారు. రెండవ రోజు నియోజకవర్గాల వారిగా దాఖలైన నామినేషన్ వివరాలు ఎన్నికల అధికారి వెల్లడించారు 110-పినపాక నియోజకవర్గంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ పాయం వెంకటేశ్వర్లు, 111-ఇల్లందు నియోజకవర్గంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి కోరం కనకయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ భూక్యా మంగీలాల్, 117-కొత్తగూడెం నియోజకవర్గ నుండి బహుజన సమాజ్ పార్టీ యర్రా కామేష్, ఆమ్ ఆద్మీ పార్టీ అవుతుపల్లి రామ లింగేశ్వరావు, 118-అశ్వారావుపేట నియోజకవర్గ నుండి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మెచ్చా నాగేశ్వరావు నామినేషన్ వేశారు. 119-భద్రాచలం స్వతంత్ర అభ్యర్థి పండ్రా హేమసుందర్ మొత్తం ఏడుగురు నామినేషన్ దాఖలు చేశారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెండ్

- ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-అశ్వారావుపేట

విద్యార్థుల పట్ల అనుచితంగా వ్యవహరించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఊట్లపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మోహనరావు విద్యార్థుల పట్ల అనుచితంగా వ్యవహరించి పైశాచిక అనందం పొందాడు. విద్యార్థుల దుస్తులు విప్పించి సెల్ఫోన్‌లో ఫోటోలు చిత్రీకరించాడు. దీనిపై బాధిత విద్యార్థుల తల్లితండ్రులు గత నెల 30వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ఉపాధ్యాయుడి పై కేసు నమోదు కావటంతో పాటు పత్రికల్లో వచ్చిన కథనాలు, పోలీస్, మండల విద్యాశాఖాధికారి నివేదిక ఆధారంగా సదరు ఉపాధ్యాయుడిని సస్పెన్షన్ చేస్తున్నట్లు డీఈఓ వెంకటేశ్వరా చారీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే తదుపరి చర్యలు నిమిత్తం నారాయణపురం హెచ్ఎం పద్మావతికి ఉత్తర్వుల కాపీని పంపించారు. ఈ విషయాన్ని ఎంఈవో పి.కృష్ణయ్య దృవీకరించారు.



మండలంలో మెచ్చా పర్యటన

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

తెలంగాణ రాష్ట్రంలో నూతన మండలంగా అవతరించిన అన్నపురెడ్డిపల్లి మండలం ఎంతో అభివృద్ధి చెందిందని, అశ్వారావుపేట నియెజక వర్గ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరావు అన్నారు. మండల పరిధిలోని అన్నపురెడ్డిపల్లి, తొట్టిపంపు, మర్రిగూడెం, అబ్బుగూడెం, నర్సాపురం గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ మండలంలో ప్రతి పంచాయతీలో సిమెంట్ రోడ్లు చాలా నిర్మాణాలు జరిగాయని, అదేవిధంగా రైతులు కోసం రైతు బంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్, దళిత బంధు, బీసీ బంధు వంటి ఎన్నో పథకాలను రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది అని అన్నారు. అశ్వారావుపేట నియేజక వర్గంలో బీఆర్‌యస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధాకర్ రావు, జడ్పీటిసి భారత లాలమ్మ(లావణ్య), ఎంపీపీ లలిత, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు తప్పవు

- అవసరమైతే నిఘా బృందాలను పెంచండి
- ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్ కుమార్ పాల్, అజయ్ లాల్ చంద్

నవతెలంగాణ-పాల్వంచ

ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు చేపట్టాలని అవసరమైతే ఎక్కువ సంఖ్యలో నిఘా బృందాలను ఏర్పాటు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్ కుమార్ పాల్, అజయ్ లాల్ చంద్ అన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులకు ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల వ్యయాల లెక్కలు నమోదుకు సహాయ వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలెన్స్ టీములు, ఎన్నికల నియమావళి అమలుకు చేపట్టిన చర్యలను కలెక్టర్ వివరించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు ఉన్నాయని, వాటిలో పినపాక, భద్రాచలంకు అజయ్ లాల్ చంద్, కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేట నియోజక వర్గాలకు సంజీబ్ కుమార్ పాల్ వ్యయ పరిశీలకులుగా ఎన్నికల సంగం నియమించినట్లు చెప్పారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలను నియమించినట్లు చెప్పారు. అభ్యర్థులు, ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుండి అన్ని విధాలుగా పరిశీలన జరుపుతున్నట్లు చెప్పారు. సెన్సిటివ్ నియోజకవర్గాలైన ఇల్లందు, కొత్తగూడెం నియోజకవర్గాలలో అదనపు సహాయ వ్యయ పరిశీలకులను, విడియో వ్యూయింగ్ టైములను ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లా సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ చేస్తున్నామని, వాహనాలను నిశిత పరిశీలన చేస్తూ నగదు, మద్యం, ఇతర వస్తువుల రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు నిరంతరం సోదాలు నిర్వహిస్తూ నగదును స్వాధీనం చేసుకుంటు న్నాయని అన్నారు. నగదుకు సంబంధించి ఆధారాలు కలిగి ఉన్న వారికి గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలన జరిపించి నగదును తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా సి.విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు తక్షణం స్పందించేలా చర్యలు తీసుకున్నామని, టీముల వాహనాలకు జీపీఆర్ఎస్ ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు.



అలాగే సరిహద్దున గల మహారాష్ట్ర నుండి మద్యం, ఇతర వస్తువులను జిల్లాకు అక్రమంగా తరలించకుండా సరిహద్దు ప్రాంతాల్లో నాలుగు చోట్ల అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురికాకుండా చేపట్టిన చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. బ్యాంకుల ద్వారా పెద్ద మొత్తంలో జరిగే లావాదేవీలతో పాటు యూపీఐ ద్వారా జరిగే నగదు చెల్లింపులను సైతం నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఎన్నికల్లో మద్యం, నగదు పంపిణీ జరుగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని, ఆర్టీసీ బస్సుల సైతం తనిఖీ చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో పినపాక రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్, వ్యయ నియంత్రణ నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర రెడ్డి, లైజన్ అధికారులు సంజీవ రావు, సీతారాం నాయక్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులులేని చట్ట సభలు...

విగ్రహాలులేని దేవాలయాలు



- కమ్యూనిస్టుల ప్రభావం తగ్గబట్టే అప్రజాస్వామిక పాలన
- నిత్యం ప్రజల గురించే ఆలోచించే కామ్రేడ్లను ఆదరించండి
- ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) ఒంటరిగానే పోటీ
- రాష్ట్ర వ్యాప్తంగా 24 సీట్లలో పోటీకి దిగుతున్నాం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని
- మన ఓట్లు మనవాళ్లకే వేసి సత్తా చాటుకుందాం
- 8న సత్తుపల్లిలో సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-సత్తుపల్లి

కమ్యూనిస్టులులేని చట్ట సభలు విగ్రహాలులేని దేవాలయాలుగా మారాయని, ప్రజల గురించి ఆలోచించే వారే లేరని, సరైన చట్టాలు తీసుకురావడం లేదని, కమ్యూనిస్టుల ప్రాభల్యం తగ్గడం వల్లే ప్రజాస్వామ్యానికి తీవ్రమైన విఘాతం కలుగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉన్నప్పుడు చట్ట సభలు ఇలా ఉండేవి కావన్నారు. కమ్యూనిస్టుల ప్రాభల్యం తగ్గిన నాటినుంచి దేశంలో, రాష్ట్రంలో అరాచక, అప్రజాస్వామిక పాలన సాగుతోందని సుదర్శన్ అన్నారు. శనివారం సత్తుపల్లిలో ఆ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుతో కలిసి సుదర్శన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో సుదర్శన్ మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆలోచించే కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలన్నారు. ఈ నినాదంతోనే ఈ ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు. కమ్యూనిస్టులు బలహీన పడితే దేశం అథోగతి పాలవుతుందని, అరాచకం రాజ్యమేలుతుందని సుదర్శన్ స్పష్టం చేశారు. ఎర్రజెండానే పీడిత ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఏ పార్టీ కూడా ప్రజల గురించి ఆలోచించరన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను ఇబ్బందిపెట్టే చర్యలకు పాల్పడుతోందన్నారు. మతోన్మాదులతోనే మన పోరాటమన్నారు. ఈ నేపథ్యంలో మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాద పార్టీ బీజేపీని ఓడించేందుకు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేసి సీపీఐ(ఎం) తన లక్ష్యాన్ని నెరవేర్చుకుందన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) రాష్ట్రవ్యాప్తంగా 24 స్థానాల్లో ఒంటరిగానే పోటీకి దిగుతుందన్నారు. ఇప్పటికే 17స్థానాలను ప్రకటించడం జరిగిందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మనపార్టీ తరపున పోటీలో ఉన్న అభ్యర్థులకే మనం ఓట్లు వేసి మన సత్తా ఏంటో చూపించుకుందామన్నారు. అలా కాకుండా మనం గెలిచే అవకాశం లేదని పలానా పార్టీ అభ్యర్థి ఓడిపోవాలని, పలానా పార్టీ అభ్యర్థి గెలవాలని మన ఓట్లను వేరొకరికి వేయడం వల్ల మన బలం తగ్గటానికి కారణమవుతుందన్నారు. ఈసారి అలా జరక్కూడదన్నారు. నిరంతరం శ్రామికవర్గం, ప్రజల సమస్యలపై ఉద్యమించే మన అభ్యర్థుల గెలుపుకు విశ్రమించకుండా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో డబ్బు ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. డబ్బుకు ఆశపడి విలువైన ఓటును తాకట్టుపెట్టే పరిస్థితి నుంచి ప్రజలు దూరంగా ఉండాలన్నారు. డబ్బుకు ఆశపడి ఓట్లేస్తే ఐదేండ్ల పాటు మన ఓటుకు వాళ్లిచ్చే విలువ అర్ధ రూపాయి కూడా పడదన్నారు. ఈ అర్ధ రూపాయికి మన విలువైన ఓటును అమ్మకోవాలా అనే విషయాలను ప్రజలు మనసుపెట్టి ఆలోచన చేయాలన్నారు. 8వ తేదీన సత్తుపల్లి అసెంబ్లీ స్థానానికి సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్ వేస్తున్నట్లు పోతినేని, నున్నా తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, జిల్లా నాయకులు మాదినేని రమేశ్, చలమాల విఠల్‌రావు, జాజిరి శ్రీనివాసరావు, శీలం సత్యనారాయణరెడ్డి, అర్వపల్లి జగన్మోహనరావు, అయినాల రామలింగేశ్వరరావు, గాయం తిరుపతిరావు, నల్లమోతు మోహనరావు, మాదాల వెంకటేశ్వరరావు, తన్నీరు కృష్ణార్జునరావు, మల్లూరు చంద్రశేఖర్, కొలికపోగు సర్వేశ్వరరావు, ఐద్వా జిల్లా నాయకురాళ్లు జాజిరి జ్యోతి, మస్తానమ్మ, తన్నీరు కృష్ణవేణి, కుమారి, మిట్టపల్లి నాగమణి, డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పఠాన్ రోష్నీ, నాయకులు సత్తెనపల్లి నరేశ్, బాల బుచ్చయ్య, ఐనంపూడి సనందనరావు, మోరంపూడి వెంకటేశ్వరరావు, మోరంపూడి వెంకటరావు, అంజయ్య, ఏలిగనేని రామారావు, యండమందల వెంకటేశ్వరరావు, గుడిమెట్ల బాబు, పకీరమ్మ, వేపులపాటి కుమారస్వామి, బండి వేలాద్రి పాల్గొన్నారు.



గూడెం గులాబీమయం...

- సీఎం సభకు ముస్తాబైన ప్రకాశం స్టేడియం
- 80 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు
- వనమా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పార్టీ శ్రేణులు
- స్టేడియంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 150 మంది వాలంటీర్లు
- స్టేడియం లోపల, బయట 8 భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు

నవతెలంగాణ-కొత్తగూడెం

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఆదివారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు ప్రకాశం స్టేడియం గ్రౌండ్ ముస్తాబయిందని కొత్తగూడెం నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రకాశం స్టేడియంలో మీడియాతో ఆయన మాట్లాడారు. సీఎం కేసీర్ పాల్గొనే ఈ సభ విజయవంతానికి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారన్నారు. కెసిఆర్ ప్రసంగించే సభ స్థలితోపాటు సభ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. స్టేడియంతో పాటు కొత్తగూడెం నియోజకవర్గం గులాబీ మయంగా మార్చామని, నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కెసిఆర్‌కు స్వాగతం పలికే భారీ కటౌట్లతోపాటు ఫ్లెక్సీలలు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సభకు సుమారు 80 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, మున్సిపాలిటీలలోని వార్డులలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సభా స్థలికి తరలించేందుకు సర్వసన్నద్ధమయ్యారని చెప్పారు. వేలాదిగా తరలి రానున్న ప్రజలు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశామన్నారు. సభ పూర్తయ్యాక ప్రజలను ఇండ్లకు చేర్చేలా ద్వారాలు రూపొందించామన్నారు. సభ ప్రాంగణంలో ప్రజలు కార్యకర్తలకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశామని, స్టేడియంలో 150 మంది వాలంటీర్లను ఏర్పాటు చేసి సభకు వచ్చిన ప్రజలు కార్యకర్తలకు ఇబ్బందులు కలక్కుండా చర్యలు చేపట్టామని, సభకు వచ్చిన ప్రజలు కార్యకర్తల కోసం రెండు లక్షల మజ్జిగ ప్యాకెట్లు, రెండు లక్షల మంచినీటి ప్యాకెట్లను సిద్ధం చేసి, వాలంటీర్ల ద్వారా మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించేలా స్టేడియం లోపల బయట 8 భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రకాశం స్టేడియంలో జరిగేటటువంటి ప్రజా ఆశీర్వాద సభకు మధ్యాహ్నం 12 కేసీఆర్ రాబోతున్నారు. ప్రజలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంద్రరావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల సమరానికి వీరన్న 'సై'...!

- ప్రచారాన్ని ప్రారంభించిన పొదెం

నవతెలంగాణ-భద్రాచలం



భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన స్థానిక శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య శనివారం తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార ప్రారంభంలో భాగంగా ప్రచార ప్రారంభానికి ముందు ఆయన సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. ముందుగా రామాలయం, సీఎస్ఐ క్రైస్ట్ చర్చ్, మసీదులలో ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించి, మత పెద్దల ఆశీర్వదం తీసుకున్నారు. అనంతరం క్యాంపు కార్యాలయం దగ్గర నుంచి భారీ ర్యాలీగా వేలాది మంది కార్యకర్తలతో అంబేద్కర్ సెంటర్‌కు చేరుకొని, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మన్యం వీరుల విగ్రహాలకు పూలమాలల వేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పొదెం మాట్లాడుతూ...శ్రీ సీతారామచంద్ర స్వామి వారు నడయాడిన పుణ్యస్థలం భద్రాచలం, ఎంతోమంది మన్యం వీరులకు జన్మనిచ్చిన స్థలం, చరిత్ర కలిగిన భద్రాచలం ప్రాంతాన్ని విస్మరించి, ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి నోచుకోకుండా చేసి, 100 కోట్లు, 1000 కోట్లు అంటూ కాలం వెళ్ళబుచుతూ ఈ ప్రాంత ప్రజలను విస్మరించిందన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి భక్తులకు, రామాలయ సాంప్రదాయాలకు విలువ లేకుండా, నయా నిజంగా, అధికారం ఉందనే మదంతో విర్రవీగుతున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏ పదవిని చూసి అయితే విర్రవీగుతున్నాడో ఆ పదవి నుంచి ఆయను దించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రారంభమైన మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంటల్ చైర్మన్ చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్ గౌడ్, తిరుపతయ్య, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గం అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మార్పు కోసం ఒక అవకాశం ఇవ్వండి

- ప్రచారం ప్రారంభించిన ఇమంది ఉదయ్

నవతెలంగాణ-కొత్తగూడెం

ఓటుకు నోటు అనే సాంప్రదాయం మారాలని ప్రశ్నించే తత్వం పెరగాలని మార్పు కోసం నేను సిద్ధంగా ఉన్నానని, ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని. కొత్తగూడెం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ ప్రచారాన్ని ప్రారంభించారు. శనివారం రామవరం లోని ప్రశాంత్ నగర్ ఏరియాలో ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ సతీమణి కృష్ణవేణితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గణేష్, రామకృష్ణ, దశరద్ రజువా, సమ్మక్క, వెంకటేశ్వర్లు, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మెచ్చాని గెలిపించాలని కోరుతూ ప్రచారం

నవతెలంగాణ-దమ్మపేట

అశ్వరావుపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావుకి ఓటు వేయాలని కోరుతూ అంకంపాలెం గ్రామంలో జడ్పీటీసీ తనయుడు పైడి సాయి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మెచ్చాని మరొకసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఓటర్లకు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో అంకంపాలెం సర్పంచ్ కాక అనుష భరత్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, గంగరాజు, గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తాత మధు ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-భద్రాచలం

భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు శనివారం ఉదయం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావుని గెలిపించాలని కోరుతూ జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వాకర్సును అభ్యర్థించారు. వ ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది సీఎం కెసిఆర్ ప్రభుత్వమేనని అధికార పార్టీ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావు విజయంతో భద్రాచలం నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకునేందుకు బీజం పడుతుందని తెలిపారు. అనంతరం వాకర్స్‌తో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | నవంబర్ 05 2023 | www.navatelangana.com

సీపీఐ(ఎం) అభ్యర్థులను అసెంబ్లీకి పంపించండి

- ధనం, అవకాశవాద రాజకీయాలు వ్యతిరేకించడి..
- 9న పార్టీ అభ్యర్థి నామినేషన్
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



నవతెలంగాణ-అశ్వారావుపేట

పార్టీ కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని, అవకాశవాద, డబ్బు రాజకీయాలను వ్యతిరేకించాలని, మతోన్మాద శక్తులను ఓడించాలని సీపీఐ(ఎం) అభ్యర్థులను అసెంబ్లీకి పంపాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయం సుందరయ్య భవన్‌లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీ నారాయణ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ.. ఈ నెల 9న అశ్వారావుపేట నియోజకవర్గానికి పార్టీ అభ్యర్థి నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ.. పేదల పక్షాన పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను అసెంబ్లీకి పంపాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, శ్రీధర్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం, మండల కార్యదర్శులు చిరంజీవి నాయుడు, రాంబాబు, మోరంపూడి శ్రీను, రామిరెడ్డి, వెంకటరత్నం, నందిపాడు సర్పంచ్ ఊకే వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇస్తుందని ఆశిస్తున్నాను

- భూక్య మంగీలాల్

నవతెలంగాణ-ఇల్లందు

ఇల్లందు కాంగ్రెస్ పార్టీ టికెట్ అధిష్టానం ఎప్పుడు ప్రకటిస్తుందా అని ఎదురుచూస్తున్న ఆశావాహులు ఓపిక పట్టలేక పోతున్నారు. ఈ సందర్భంగా ఇల్లందు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇంకా ప్రకటించకపోవడంతో ఇద్దరు ఆశావాహులు నామినేషన్లు వేశారు. ఇప్పటికే జడ్పీ చైర్మెన్ కోరం కనకయ్య నామినేషన్ దాఖలు చేయగా మరో నాయకుడు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి భూక్యా మంగిలాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మంగిలాల్ నాయక్ మాట్లాడుతూ గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించామని మా జీవితం కాంగ్రెస్ పార్టీకే అంకితం చేస్తూ వచ్చామని ఈసారి పార్టీ టికెట్ ఇస్తుందని బిఫామ్ తనకే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



పినపాకలో సీపీఐ పోటీ చేస్తుంది

- సీపీఐ ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-మణుగూరు

పినపాక నియోజకవర్గంలో సీపీఐ అభ్యర్థి పోటీలో నిలుస్తుందని పార్టీ పినపాక నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. శుక్రవారం మణుగూరు సిపిఐ కార్యాలయంలో పుల్లారెడ్డి అధ్యక్షత పినపాక నియోజకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ కౌన్సిల్లో సభ్యులు, మండల కార్యదర్శి జిల్లా సమితి సభ్యులు పాల్గొని మాట్లాడుతూ...పార్టీ పోటీలో ఉంటుందని తీర్మానం చేసి రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య మాట్లాడారు. మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, రేసు ఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు ఆర్.లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి

నవతెలంగాణ-మణుగూరు

బీఆర్ఎస్ హాయంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందినదని, కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని విప్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు ప్రజలను కోరారు. ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు మీరే నా బలం ... బలగం ఆదరించండి ఎన్నికల ప్రచారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని బాపన కుంట ఏరియాలో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరై ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ఆయుధం

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- కళారూపాలతో ప్రజా చైతన్యం



నవతెలంగాణ-కొత్తగూడెం

ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ఆయుధం అని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కళారూపాలతో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల ఆదేశానుసారం జిల్లా పౌర సంబంధాల సమాచార శాఖ అధికారి శీలం శ్రీనివాస్ పర్యవేక్షణలో ఓటు వినియోగంపై కళాజాత బృందాలు శనివారం కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో, చుంచుపల్లి మండలం పరిధిలోని వివిధ వార్డులు, గ్రామాలలో కళారూపాల ద్వారా ఓటు హక్కు వినియోగం, ఓటు వేసే సమయం గురించి ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం తాసిల్దార్ ఎన్నికల అధికారి త్రినాథ్ కార్యక్రమంలో పాల్గొంటూ ఓటు పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అని తెలిపారు. ఓటింగ్ తక్కువగా జరుగుతున్న ప్రాంతాలలో కళారూపాల ద్వారా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఓటు గురించి ప్రజలు ప్రలోభాలకు గురి కాకుండా ఉండాలని, సి-విజిల్ యాప్ ద్వారా, ఎవరైనా రహస్యంగా డబ్బులు పంపిణీ చేస్తుంటే అధికారులకు సమాచారం ఇచ్చి పట్టించవచ్చని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశం ప్రకారం ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ప్రాంతంలో ఓటింగ్ శాతం తక్కువ ఉన్నదని, కావున తప్పకుండా సాయంత్రం 4 గంటలలోపు ఓటు వినియోగించుకోవాలని కోరారు. మీకు నచ్చని నాయకులు ఎవరైనా ఉంటే 'నోటా' మీటా ఓటు వేసే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి లీడర్ పాగి వెంకన్న, సభ్యులు యంగల కుమారి, పమ్మి రవి, గోవింద, గురవయ్య, నకిరేకంటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను ఢీకొట్టే దమ్ము ఎవరికీ లేదు

- బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థిని హరిప్రియ



నవతెలంగాణ-ఇల్లందు

ప్రజలు కష్టసుఖాలు తెలిసిన నాయకుడు కేసీఆర్ అని, కేసీఆర్‌ను ఢీకొట్టే దమ్ము ఎవరికీ లేదని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని హరిప్రియ అన్నారు. ఇల్లందు నియోజక వర్గంలోని గార్ల మండలం పుల్లూరు, బీఆర్ఎన్ తండా, రాజు తండా, కోట్యా నాయక్ తండ, పోచారం గ్రామపంచాయతీలలో ఇంటి ఇంటికి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో లబ్ధి పొందే విధంగా ఎటువంటి మధ్యవర్తి లేకుండా తెలంగాణలోని పుట్టిన ప్రతి బిడ్డకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూసే విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అది కేసీఆర్ వల్లే సాధ్యమని గర్వంగా చెప్తున్నానన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు మెజారిటీ స్థానాలలో అభ్యర్థులు లేరన్నారు. డిపాజిట్లు రావన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. మళ్ళీ మీ ఆడబిడ్డగా దీవించి గెలిపించండి మీ గడపగడపకు అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తానని అన్నారు.

ఎంత ఆలస్యమైతే అంత ఉత్సాహం వస్తుంది : కోరం

నవతెలంగాణ-ఇల్లందు

ఇల్లందు నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్దిగా పార్టీ నాయకులతో కలసి జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించనున్న మూడవ జాబితాలో అధిష్టానం ప్రకటించలేదు. రాష్ట్రంలోనే అత్యధికంగా ఇల్లందు నియోజకవర్గంలో నుండి 32 మంది కాంగ్రెస్ ఆశావాహులు నామినేషన్ దాఖలు చేయగా అందులో కనకయ్య ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగానే నామినేషన్ వేశానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్కృతి ఏమిటంటే ఎంత ఆలస్యంగా ప్రకటిస్తే కాంగ్రెస్ శ్రేణులు అంత ఉత్సాహంగా పనిచేస్తారని అన్నారు.

కొత్తగూడెం బీఎస్పీ అభ్యర్థిగా కామేష్ నామినేషన్

నవతెలంగా-కొత్తగూడెం

కొత్తగూడెం నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రముఖ న్యాయవాది యెర్రా కామేష్ శనివారం నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ శిరీషకి సమర్పించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గం జనరల్ స్థానం అయినప్పటికీ దళిత సామాజిక వర్గానికి చెందిన కామేష్ వైపుకే అధిష్టానం మొగ్గు చూపిందని, స్థానిక సమస్యలపై అధికార పార్టీ బీఆర్ఎస్ చేస్తున్న అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలపై నిరంతరం గళం వినిపిస్తూ పోరాటాలు చేస్తున్నందుకుగాను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తొలి జాబితాలోనే టికెట్ ప్రకటించారని తెలిపారు. ప్రజల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నానని అన్నారు. రాజకీయాలలో విశ్వసనీయత విధేయత కలిగిన తనకు ప్రజల మద్దతు ఉందని స్పష్టం చేశారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా కొత్తగూడెం నియోజకవర్గంలో బీఎస్పి గెలుపును ఆపలేరని అది ప్రజా విజయమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సాయి, జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, అసెంబ్లి అధ్యక్షుడు నాగుల రవికుమార్, న్యాయవాది రమేష్, గుడివాడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా సబ్ జూనియర్ ఖోఖో జట్ల ఎంపికలు

నవతెలంగాణ-దమ్మపేట

ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి సబ్ జూనియర్ (బాలురు) ఖోఖో జిల్లా జట్ల ఎంపికలు జిల్లా ఖోఖో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏహెచ్ఎస్ పార్కలగండి (పంచాయతీ క్రీడా ప్రాంగణం)లో నేడు నిర్వహించనున్నట్టు తెలిపారు. సెలక్షన్ ఫర్ కన్వీనర్‌గా బి.ధర్మ, హెడ్మాస్టర్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల పార్కలగండి. ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు మంచి క్రీడా నైపుణ్యం ఉన్నటువంటి వారిని నవంబర్ 15,16,17 తేదీల్లో జరుగు 33వ రాష్ట్ర పోటీలకు ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ఈ పోటీలలో ఎంపికల్లో పాల్గొనటానికి క్రీడాకారులు వారి వయసు 17/12/2009 తరువాత జన్మించి ఉండవలెనని, అలాగే ఇండెక్స్ 215 పాయింట్లు ఉండవలెనని తెలిపారు. ఎంపికల్లో పాల్గొన టానికి వచ్చు క్రీడాకారులు పాఠశాలలో చదువుతున్నటువంటి స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ ఒరిజినల్ తీసుకొని రావాలన్నారు. ఇన్‌చార్జెస్ ఎస్.రామారావు, కల్లూరి వెంకటేశ్వర్లు, పీఈటీ కె.వెంకటేశ్వర్లు, ఎస్ ప్రసాద్, పి.పవన్ కుమార్, ఏ.కృష్ణా, కె.సమయ్య స్థానిక పాఠశాల పీఈటీ బాబురావుని ఉదయం 9 గంటలకు సంప్రదించాలని తెలిపారు.

నామినేషన్లు దాఖలు చేసిన పాయం



నవతెలంగాణ-మణుగూరు

పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనేనని ఆయన అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో రెండు సెట్ల నామినేషన్ దాఖల్ చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారన్నారు. ఏ గ్రామం వెళ్లిన ప్రజల కాంగ్రెస్ పార్టీపై ఆదరణ చూపుతున్నారన్నారు. నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలవబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరి బ్రహ్మయ్య, కాటిబోయిన నాగేశ్వరరావు, పోలే బోయిన శ్రీవాణి సామ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శ్రీ చైతన్య స్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ-మణుగూరు

మణుగూరు గుట్ట మల్లారం శ్రీ చైతన్య కరికులం జాతీయ క్యాట్ ఒలంపియాల్లో లెవెల్,-2కి 88 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 52 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సాయి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండి పోటీ పరీక్షలలో ముందంచులో ఉండాలని విద్యార్థులు వారి ప్రతిభకు చేయూతనిస్తున్న తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ ఎమ్ నరేష్, సిబ్యాచ్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి, ఉధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్వరలో ఖమ్మంకు ఔటర్ రింగ్ రోడ్డు

• కాంగ్రెస్ ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరానికి చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు అతి త్వరలో వస్తుందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఖమ్మంలోని ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్, హరినాథ్‌బాబు, సాగర్, దొడ్డ నగేష్ లక్ష్మీ వరప్రసాద్, శ్రీనివాస్ సహచరులందరూ కలిసి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆత్మీయ సమ్మేళనం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు అతి త్వరలో ఏర్పడుతుందని, తద్వారా హైదరాబాద్‌కి సమీపాన ఉండటం వలన రియల్ ఎస్టేట్ రంగం తొందరగా పుంచుకునే నగరం ఖమ్మం అని అన్నారు. ఈ తెలుగు గడ్డ కీర్తి ఆనాడే ఎన్టీ రామారావు దేశానికి తెలిపారని చెప్పారు. ఈనెల 30 తర్వాత మీరు అనుకున్న ప్రభుత్వం వస్తుందని, మీరందరూ సంతోషంగా ఉండాలని, రహదారులతో పాటు వ్యవసాయ రంగం, వ్యాపార రంగం సంతోషంగా జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, మానుకొండ రాధా కిషోర్, చోటే బాబా, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

9న పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్

పాలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-ఖమ్మం

ఈనెల 9న సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గం అభ్యర్థి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ పాలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం ఒకటో డివిజన్ కైకొండాయిగూడెం, 60 వ డివిజన్ రామన్నపేటలో రేపల్లి తిరుపతి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న పాలేరు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్ కార్యక్రమం ఉన్నందున పార్టీ సభ్యులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో నామినేషన్ కార్యక్రమానికి కదిలి రావాలని పిలుపునిచ్చారు. నామినేషన్ ఉదయం 10 గంటలకు వరంగల్ క్రాస్ రోడ్ సీపీఐ(ఎం) కార్యాలయం నుండి భారీ ర్యాలీతో బయలుదేరి ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందని, అనంతరం నామినేషన్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నామినేషన్ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు, రైతులు, కార్మికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, కామంచికల్ జోన్ కన్వీనర్ పొన్నగంటి సంగయ్య పార్టీ మండల కమిటీ సభ్యులు తాటికొండ శ్రీనివాసరావు ,గద్దల రత్నమ్మ కూచిపూడి మధు, గుర్రం కృష్ణయ్య, గద్దల పెంటయ్య, జనార్దన్‌రావు, వీరబాబు, పడిగల నాగేశ్వరరావు, కూచిపూడి వెంకట్రావు ,శీతల శ్రీను, చావా బాబు, పడిగల వీరయ్య, బి .రవి, చిన్నప్ప ,మేకల శేషరెడ్డి ,గద్దల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపంథా 3 స్థానాలలో పోటీ

• ఒక స్వతంత్ర అభ్యర్థికి మద్దతు

• విలేఖరుల సమావేశంలో ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి రంగారావు

నవతెలంగాణ-ఖమ్మం



తెలంగాణ శాసనసభ ఎన్నికలలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా 3 స్థానాలలో పోటీ చేస్తున్నదని, ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థిని బలపరుస్తుందని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. శనివారం ఖమ్మంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అశ్వారావుపేట నుంచి కల్లూరి కిషోర్, సత్తుపల్లి నుంచి బి.లాజర్, సూర్యాపేట నుంచి కొత్తపల్లి రేణుకలు పార్టీ తరుపున బరిలో ఉంటారని, ఇల్లెందు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుమ్మడి అనురాధను బలపరచాలని పార్టీ నిర్ణయించిందని తెలిపారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు, దీని కొనసాగింపుగా రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలు దేశానికి ఎంతో కీలకమైనవని సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా భావిస్తున్నదని, దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పాతర వేసి, అధికార, ప్రజాస్వామిక వ్యవస్థలన్నింటిని మతోన్మాద విషతుల్యం చేసి, చివరకు న్యాయ వ్యవస్థను ప్రభావితం చేసి, ఆదాని, అంబాని లాంటి కార్పోరేట్ సంస్థలకు దేశ వనరులను నప్పచెప్పి, కార్పోరేట్ లాబీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాద పార్టీ దేశంలో ఫాసిస్టు పాలన తీసుక వచ్చిందని, మైనార్టీలను, ప్రజాతంత్రవాదులను, రచయితలను, జర్నలిస్టులను మాట్లాడే ప్రతి ఒక్కరిని వేటాడుతూ ఉపా చట్టం కింద అక్రమంగా బంధిస్తున్నదని ఆరోపించారు. దేశం నేడు పెద్ద ప్రమాదంలో ఉందని, మూకస్వామ్యం నెలకొన్నదని, మత ప్రాతిపదికగా ఒక వర్గం మరో వర్గాన్ని ఉసిగొల్పుతున్నదని, ఈ పరిస్థితికి తోడుగా మన రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రజాస్వామిక ఆకాంక్షలను తుంగలో తొక్కింది, నిరంకుశ పాలనకు తెరలేపిందని, పరిపాలన నిజాం. నవాబులాగానో, రాజరికం మాదిరిగానో కొనసాగుతున్నదని తెలిపారు. ప్రజలకు కొన్ని తాయిలాలు విసిరేసి, కనీస ప్రజాస్వామిక విలువలను కూడా పాటించకుండా చట్టబద్ధ జమీందారీ విధానం కొనసాగుతున్నదని, అవినీతి, గుండాయిజం, ల్యాండ్ గ్రాబింగ్, దందాలు అధికార సంస్థల నుండి యధేచ్ఛగా సాగుతున్నాయని, నిరంకుశ పరిపాలనకు తోడుగా ఫాసిస్టు బీజేపీతో మ్యాచ్ ఫిక్సింగ్తో రాజకీయ క్రీడ కొనసాగిస్తూ బీజేపీకి ,బీఆర్ఎస్ పార్టీ బీ టీమ్, పోస్ట్ ఎలక్షన్ఒప్పందంతో, పరస్పర అవగాహనతో సాగుతున్నదని, ఏఐఎంఐఎం కూడా మైనార్టీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ, వాడుకుంటూ దేశంలో బీజేపీకి పైదోడు సంస్థగా మారిందని ఆరోపించారు. దేశంలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కొంటున్న నేపథ్యంలో సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా ఎన్నికలలో ఈ ప్రమాదకర ఫాసిస్టు ప్రమాదాన్ని ఎదుర్కోవడమే ప్రధాన కర్తవ్యమని భావించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మతోన్మాద ఫాసిస్టు బీజేపీని, దాని బిటీమ్‌లుగా ఉన్న బీఆర్ఎస్, ఎంఐఎంలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఫాసిస్టు వ్యతిరేక శక్తులను గెలిపించాలని కోరారు .ఎన్నికలలో ప్రజల సమస్యలు, ప్రజాతంత్ర హక్కులు గురించి ప్రజలు, ఓటర్లు ప్రతీ పార్టీని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ విలేఖరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కెచ్చెల రంగారెడ్డి, గుమ్మడి నర్సయ్య, రాయల చంద్రశేఖర్, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన పోదిల నాగరాజు

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరం 9వ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకుడు పోదిల నాగరాజుతో పాటు వారి అనుచరులు బీజేపీకి రాజీనామా చేసి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నాగరాజు గతంలో బీజేపీ పార్టీ తరుపున కార్పొరేటర్‌గా పోటీ చేసి అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. రానున్న ఎన్నికల్లో అజయ్ ఇక్కడ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేసి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ కురాకుల వలరాజ్, సుడా చైర్మన్ విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.



ఓటు హక్కు పై అవగాహన

నవతెలంగాణ-మధిర

మధిర పట్టణం, రామచంద్రపురం ఓటు హక్కు వినియోగంపై జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో మధిర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి.గణేష్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ మేడ ముత్తయ్య కళాబృందంచే ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఈనెల 30న ఓటు హక్కు వినియోగించుకోవాలని నీతిగా నిజాయితీగా ఓటు వేయాలని డబ్బులు మద్యం ఇస్తున్నటి సమాచారం అందితే సి . విజిల్ యాప్ ఉపయోగించాలని కళాకారులు నాటికలు పాటలు కళా ప్రదర్శన ద్వారా ఓటర్లకు అర్థమయ్యే రీతిలో అవగాహన చేశారు. 13వ తేదీ వరకు మధిర నియోజకవర్గంలో ముదిగొండ, చింతకాని,బోనకల్లు, మధిర, ఎర్రుపాలెం మండలాలలో ఈ కళాజాత విస్తృత ప్రచారం చేస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, సిబ్బంది పోలీస్ శాఖ వారు గ్రామపంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోస్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

108 లో గర్భిణీ ప్రసవం

తల్లి బిడ్డ క్షేమం

నవతెలంగాణ-ఎర్రుపాలెం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆపదలో ఉన్న వారిని త్వరత గతిన వైద్య సేవలు అందించడానికి ఏర్పాటు చేసి న 108 అంబులెన్స్‌లోనే గర్భిణీ మగ బిడ్డకు జన్మ నిచ్చిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. తెలిసిన వివరాల మేరకు ఎర్రుపాలెం మండల పరిధిలోని త క్కెళ్ళపాడు గ్రామానికి చెందిన గర్భిణీ కాకాని జ్యోతి పురిటి నొప్పులతో బాధ పడుతుండగా భర్త కాకాని మహేష్ బనిగండ్లపాడు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ కోసం సమాచారాన్ని అందించారు. సమాచారం అందిన వెంటనే అంబులెన్స్ తక్కెళ్ళపాడు గ్రామానికి వెళ్లి గర్భిణీ అయిన జ్యోతిని తీసుకుని బనిగండ్లపాడు ప్రభుత్వ హాస్పటల్‌కు తరలిస్తుండగా మీనవోలు బ్రిడ్జి సమీపంలో మార్గ మధ్యంలో జ్యోతి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ టెక్నీషియన్ వాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైలట్ ఉపేంద్ర పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన ముదిగొండ సహకార సంఘం అధ్యక్షులు

నవతెలంగాణ-ఖమ్మం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిగొండ సహకార సంఘం అధ్యక్షులు తుపాకుల వెలగొండ స్వామితో పాటు పెద్ద ఎత్తున వారి అనుచరులు నాయకులు, కార్యకర్తలు కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి పువ్వాడ విజయాన్ని ఆకాంక్షిస్తూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆహ్వానించారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతోనే సంక్షేమ పాలన

గడపగడపకు డివిజన్‌లో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోనే ప్రజలందరికీ సంక్షేమ పాలన అందుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ ఇమామ్ అన్నారు. గడపగడపకు కాంగ్రెస్‌లో భాగంగా 39వ డివిజన్‌లో భారీ మెజారిటీని ఆకాంక్షిస్తూ.. శనివారంకాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ ఇమామ్‌తో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసి డివిజన్ అంతట వాల్ పోస్టర్స్, ఇంటి డోర్ స్టిక్కర్లు అంటించి ఖమ్మం నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి



తుమ్మల నాగేశ్వరరావుకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంజాన్, చిలికోటి శ్రీనివాస్, తాజుద్దీన్, ఖాదర్, చంద్రిక, రమాదేవి, ఇబ్రహీం, గౌస్, అన్వర్, తిరుపతిరావు, రవీంద్రం, ఖాజా, ముజ్జు, రియాజ్, అన్వర్, అక్రమ్, యాకూబ్, డివిజన్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

9న దూదేకుల ఆత్మీయ సమ్మేళనం


దూదేకుల ముస్లిం మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా

నవతెలంగాణ-ఖమ్మం

ఈ నెల 9 న ఖమ్మంలోని ఆర్టీవో కార్యాలయంలో ఎదురుగా ఉన్న అశోక్ ఫంక్షన్ హాల్‌లో దూదేకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్టు తెలంగాణ నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా తెలిపారు. శనివారం ఖమ్మంలోని సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమ్మేళనంలో దూదేకుల కులస్తులకు కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్న అన్యాయం, దూదేకులను బీసీఈలో కలపకపోవడం వల్ల దూదేకుల కులస్తుల విద్యార్థులకు జరగబోయే అన్యాయం మరికొన్ని సమస్యల మీద చర్చించనున్నట్టు తెలిపారు. దూదేకులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎంతోమంది మంత్రులను, అధికారులను కలిసిన స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. అదే రోజు ఖమ్మం జిల్లా కమిటీ, నగర కమిటీ, డివిజన్ కమిటీలు మరికొన్ని మండలాల కమిటీలు వేయనున్నట్లు పేర్కొన్నారు. జరగబోయే ఈ ఆత్మీయ సమ్మేళనానికి దూదేకులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు జానీ బేగం, జిల్లా మహిళ అధ్యక్షురాలు షేక్ షకీనా బి, జిల్లా నాయకులు ఎస్కే.రహీం, సైదులు, రహీం పాషా, నగర అధ్యక్షులు షేక్ రసూల్, చిన్నప్పుడు రహీం మౌలానా, సైదా హుస్సేన్, రషీద్ మియా, మస్తానా సాహెబ్, దుర్గ సాహెబ్, పండు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో హెరీం ఎకనామిక్స్

నవతెలంగాణ-ఖమ్మం



నగరంలోని హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో శనివారం హెరీం ఎకనామిక్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హార్వెస్ట్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి ప్రారంభించారు. 6, 7వ తరగతి విద్యార్థులు తరగతిలోని ప్రతీ విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తమ తమ ప్రతిభను చూపారు. ఈ సందర్భంగా విద్యార్థులచే క్యారెట్ శాండ్విచ్, వెజ్ రాగిసూప్, ఓట్ మీల్, ఫ్రూట్ కస్టర్డ్, మిల్క్ షేక్ (ఓరియో), డ్రైఫ్రూట్ లడ్డూ, బర్గర్, ఫ్రూట్ సలాడ్, పోహా, వెజ్ మంచూరియా, రవ్వ లడ్డు, చపాతీ రాజా కర్రీ, భేల్ పూరీ, డబుల్ కా మీటా వంటి దాదాపు 25 రకాల న్యూట్రిషన్ ఫుడ్స్ తయారు చేసి అబ్బురపరచారు. ఈ సందర్భంగా హార్వెస్ట్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో నిష్ణాతులను చేయాలని, సంకల్పంతో హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ పాఠశాల ప్రతి శనివారం ఒక్కోరకమైన కార్యక్రమాలను నిర్వహిస్తుందని,ఈ వారం హెరీం ఎకనామిక్స్‌లో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్స్ తయారుచేశారని తెలిపారు. వీరు తయారు చేసిన ఐటమ్స్ ఎంతో రుచికరంగానూ, న్యూట్రియంట్గానూ, ఉన్నాయని విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను వెలికితీయాలనే సంకల్పంతో వివిధ రకాల యాక్టివిటీస్ తమ విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.రాజన్, ప్రీతీ, ప్రైమరీ ఇంచార్జ్ బి.చందన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వలస పక్షులు వద్దు.. కందాలే ముద్దు

- మనసున్న నేత ఉపేందర్ రెడ్డి
- ఆయనతోనే అభివృద్ధి.. ఆత్మగౌరవం
- పాలేరులో జగన్నాటకం
- ఎంపీ నామ, ఎమ్మెల్సీ తాతా
- పార్టీ అడగకుండా సహాయం చేశా: కందాల

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

'వలస పక్షులు వద్దు.. కందాల ముద్దు' అని ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ అన్నారు. టిఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందల ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం రూరల్ మండలం సాయి గణేష్ నగర్ లోని ఆయన కాం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వైఎస్ షర్మిల కలిసి జగన్నాటకం ఆడుతున్నారని విమర్శించారు. పాలేరుకు పెద్ద పాలేరు అవుతా అన్న తుమ్మల ఆ మాటను పాలేరు చెరువులో తొక్కి ఖమ్మం నుంచి పోటీ చేస్తున్నాడని విమర్శించారు. మరొక ఆయన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్తగూడెం నుంచి పోటీ చేస్తానని చెప్పుకుంటూ వచ్చి రాజకీయ స్వార్థం కోసం



పాలేరు నుంచి పోటీకి సిద్ధపడ్డారని తెలిపారు. ఇక వైయస్ షర్మిల మాట తప్పను మడమ తిప్పను అనే వంశం నుంచి వచ్చిన ఆమె... రాజశేఖర్ రెడ్డి బిడ్డనని ఇచ్చిన మాట తప్పనని పాలేరు మట్టి చేత పట్టుకొని ప్రమాణం చేసిన ఆమె ఇప్పుడు నియోజకవర్గ ప్రజలపై మన్ను కొట్టి పోటీ నుంచి విరమించుకున్నారని విమర్శించారు. పాలేరు అభివృద్ధి, ఆత్మగౌరవం ఉపేందర్ రెడ్డి తో ముడిపడి ఉందన్నారు.. అందుకే ఆయనకు ఓటు వేయాల్సిందిగా పిలుపునిచ్చారు. చంద్రబాబును లఫంగి అని తూలనాడిన తుమ్మల నాగేశ్వరరావు ఏ మొఖం పెట్టుకొని టిడిపి ఆఫీసులోకి అడుగు పెట్టాడని ప్రశ్నించారు. ప్రజల బాధల్లో ఉపేందర్ రెడ్డి ఉన్నారన్నారు.

వలస పక్షుల మాటలు నమ్మొద్దు అని కోరారు. ఎక్కడ సీటు దొరికితే అక్కడికి వెళ్లే నాయకులు మనకు అవసరమా? అని ప్రశ్నించారు. పాలేరు పచ్చగా ఉందన్నారు. మాయల మాటలు చెప్పే నేతల మాటలు నమ్మొద్దు అన్నారు.

పార్టీ అడగకుండా సహాయం చేశా: కందాల

పార్టీ అడగకుండా సహాయం చేశానని బీఆర్ఎస్ పాలేరు నియోజకవర్గం అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి తెలిపారు. శనివారం ఇస్లావత్ తండాలో చోటు చేసుకున్న ఉదంతం గురించి వివరించారు. గ్రామ సర్పంచ్ నిర్లక్ష్యం కారణంగా తండాలో సమస్యలు పేరుకుపోయానని తెలిపారు. ఫలితంగానే గ్రామస్తులు తనను నిలదీయడంతో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆరు నెలల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చానని... ఆ మాటకు కట్టుబడి ఉంటానన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లో పలువురు చేరారు.

పాలేరు, వైరాకు సమన్వయకర్తలు..

పాలేరు, వైరా నియోజకవర్గాలకు ఎన్నికల సమన్వయకర్తలను నియమించినట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు తెలిపారు. పాలేరుకు మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి, తాళ్లూరి జీవన్ ను నియమించినట్లు తెలిపారు. వైరా నియోజకవర్గానికి రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, బోయినపల్లి కృష్ణమూర్తిని నియమించామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కూసుమంచి ఎంపీపీ శ్రీను, ఖమ్మం రూరల్ జెడ్పిటిసి వరప్రసాద్, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న, బెల్లం వేణు, కూసుమంచి మండల అధ్యక్షుడు ఇంటూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

- రాష్ట్ర కమిటీ సభ్యులు

పొన్నం వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-ముదిగొండ

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో సిపిఐ(ఎం) ఎన్నికల్లో పోటీ చేస్తుందని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలో బాణాపురం,చిరుమర్రి గ్రామాల్లో సిపిఐ(ఎం) కార్యకర్తల విస్తృత సమావేశం శనివారం రాత్రి జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సిపిఐ(ఎం) ఎన్నికల బరిలో పోటీ చేసే అభ్యర్థి గుర్తు సుత్తే కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అభ్యర్థిని గెలిపించాలన్నారు.ఎన్నికల బరిలో కలిసొచ్చే లౌకికవాద శక్తులతో కలిసి పని చేస్తామన్నారు. బిజెపి మతోన్మాద పార్టీని తరిమికొట్టటమే ఎర్రజెండా లక్ష్యమన్నారు. సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ మాట్లాడుతూ మధిర అసెంబ్లీ బరిలో పోటీ చేసే అభ్యర్థి ఈనెల 10వ తేదీన నామినేషన్ వేయనున్నట్లు



చెప్పారు. నామినేషన్ ర్యాలీ, సభకు మండలంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు సానుభూతిపరులు, అభ్యుదయవాదులు ప్రజాతంత్ర శక్తులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బండి రమేష్ కోరారు. ఈ సమావేశంలో పార్టీ సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు వాసిరెడ్డి వరప్రసాద్,మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,నాయకులు మందరపు వెంకన్న,టీఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య,కోలేటి ఉపేందర్, పంద్రకోల రాంబాబు, చింతకాయల రామారావు, సామినేని రామయ్య, సామినేని రాంబాబు, చావగాని మాధవరావు, కత్రం గురవయ్య, బండి శేఖర్, మోర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి బీఆర్ఎస్‌ను ఇంటికి పంపాలి

పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



అవినీతిలో కూరుకుపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించి,సీఎం కేసీఆర్ ను ఫాంహౌస్ కి పరిమితం చేయాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలో వరంగల్ క్రాస్ రోడ్డు,మద్దులపల్లి,కొండాపురం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడారు.కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డప్రాజెక్టు పిల్లర్ కుంగుబాటుతో కేసీఆర్ అవినీతి బయటపడిందని, కాళేశ్వరం ప్రాజెక్టు రూపంలో భారీగా అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.మద్దులపల్లి మెడల్ మార్కెట్ మంజూరయి దాదాపుగా ఆరు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు దాని నిర్మాణం పూర్తిచేయలేదని జిల్లా మోడల్ క్రీడా మైదానం నిర్మాణం ఊసే లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వాటి నిర్మాణ బాధ్యతను తాను తీసుకుంటానని వివరించారు.వరంగల్ క్రాస్ రోడ్డు,మద్దులపల్లిలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు,నాయకులు మద్దినేని స్వర్ణకుమారి,బండి జగదీశ్, సుబ్బారావు,వెంకటరెడ్డి,కన్నేటి వెంకన్న,కేతినేని వేణు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీకి కార్తీక ఎంపిక

నవతెలంగాణ-కొణిజర్ల

మండల పరిధిలోని పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువుతున్న తెలుగు మీడియం విద్యార్థిని బండ కార్తీక స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల స్థాయి సెలక్షన్స్‌లో అండర్ 14 కబడ్డీలో రాష్ట్రస్థాయికి ఎంపికైందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. మార్క శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలు జనగామ జిల్లా పాలకుర్తిలో జరుగుతాయని, రాష్ట్రస్థాయిలో సైతం బాగా ఆడి రాణించాలని అకాక్షించారు. ఇదే ప్రకటనలో పాఠశాల ఉపాధ్యాయులు కేవీఎల్ నరసింహారావు, కటారు. శ్రీనివాసరావు, ఎస్ .శ్రీనివాసరావు జిడిఎస్వి రమణ, జె .రవి, శ్రీధర్ బాబు, సాంబ చారి, వెంకటేశ్వర్లు, రాంబాబు,ఎస్ అంజనాదేవి, ఎస్. శైలజ, కే .భాగ్యలక్ష్మి, సునీతరాణి ,మైబు తదితరులు బండా కార్తీకకి అభినందనలు తెలిపారు.

కేసీఆర్ ఆశీర్వాద సభను జయప్రదం చేయండి

- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం జరగనున్న ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం తొలుత రఘునాథపాలెం మండలం పరిధిలోని శివాయ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో రఘునాథపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, అదే విధంగా ముదిగొండ పిఎసిఎస్సి అధ్యక్షుడు తుపాకుల వెలుగొండ స్వామి చేరారు. శనివారం ఖమ్మంలోని ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నిర్వహిస్తున్న ఆశీర్వాద సభలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అది దృష్టి దృష్టిలో పెట్టుకునే సర్దార్ పటేల్ స్టేడియంలోని పెద్ద గ్రౌండ్ కలిగిన స్టేడియంలో సభ ప్రాంగణంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గడిచిన తొమ్మిదేళ్లలో ఖమ్మం నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి ప్రజల కళ్ళ ముందు ఉందని అందరితో కలిసి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్న తనకు ప్రజల నుంచి ప్రేమ అభిమానాలు అదే స్థాయిలో లభిస్తున్నాయని ,వారి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన కోరారు. సభా ప్రాంగణంలో వాకర్స్ కోసం గతంలో ఒక అరుగును నిర్మించామని, అది ముఖ్య మంత్రి సభ జరుగుతున్న సందర్భంగా రక్షణకు సంబంధించి అడ్డు రావడంతో తొలగించినట్లు అజయ్ తెలిపారు. దాన్ని తిరిగి నిర్మించడానికి కళాశాలకు లక్ష రూపాయలు డిపాజిట్ చేసి ఆ వివరాలను ఎన్నికల సంఘానికి కూడా తెలిపినట్లు చెప్పారు. సభ తర్వాత అక్కడ మళ్ళీ అరుగు నిర్మిస్తామన్న విషయం తెలియక కొంతమంది తనను సైకో అంటున్నారని, నిజానికి తాను కాదని చాలామంది సైకోలు ఎక్కడ ఉన్నారని ,ఆ సైకోల కోసం ఖమ్మంలో ఒక మెంటల్ ఆసుపత్రిని నిర్మించాల్సి ఉందని ఆయన వ్యంగంగా వ్యాఖ్యలు చేశారు. నిజానికి కాంగ్రెస్ హయాంలో వారి నిర్లక్ష్యం వల్ల బాబ్రీ మసీదును కూల్చారని, అనేక చోట్ల మసీదులు చర్చిలు దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. అలాంటిది తాను సభ సందర్భంగా తాత్కాలికంగా ఒక అరుగును తొలగించి తిరిగి నిర్మిస్తానంటే అదేదో కావాలని ధ్వంసం చేసినట్లు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఈ విధానాలు మానుకోవాలని ఆయన అన్నారు. ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా అంటూ తప్పుడు ప్రచారం చేయడం వల్ల ఉపయోగం లేదన్నారు .ఇక్కడ కృష్ణా, గోదావరి వంటి పెద్ద నదిలేవి లేవన్నారు .మున్నేట్లో రాళ్లు తప్ప ఇసుక



ఉండదన్న విషయం వారికి తెలియదని, ప్రజలకు ఆ సంగతులన్నీ తెలుసని అన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్న తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఉన్న పరిపాలన విధానాలను పోల్చి చూసుకుంటే తెలంగాణ ప్రభుత్వాన్ని ఎవరైనా మెచ్చుకొని తీరవలసింది అని, జిల్లాలో పదికి పది స్థానాలు టిఆర్ఎస్ గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు అభివృద్ధిని చూస్తారని మాయ మాటలు నమ్మరని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం నగర మేయర్ నీరజ మాట్లాడుతూ కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో సహా కాంగ్రెస్ నేతలు తాము కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నామంటూ ఆడుతున్న మైండ్ గేమ్ ను ఆపకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. మేయర్ డిప్యూటీ మేయర్ కాంగ్రెస్లో చేరబోతున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. తాము గతంలో కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని అయితే తుమ్మల నాగేశ్వరరావు టీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన తర్వాత తమను ఆ పార్టీలోకి ఆహ్వానిస్తే చేరామని, అయితే తుమ్మల నాగేశ్వరరావు తనకు టిక్కెట్ రాణి కారణంగా మళ్లీ టిఆర్ఎస్ నుంచి తిరిగి కాంగ్రెస్ లో చేరారని, తాము మాత్రం ఏ ఎటుపడితే అటు పార్టీలోకి వెళ్లటం కుదరదని తాము బిఆర్ఎస్ లోనే కొనసాగుతామని తమకు అన్ని విధాలుగా అండగా నిలిచిన పువ్వాడ అజయ్ కుమార్ తోటే ఉంటామని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్ ఆశీస్సులతో ఖమ్మం మేయర్ పదవి తమకు ఇచ్చారని, ఇంతకంటే తమకు ఏం కావాలని ఆమె ప్రశ్నించారు. ఆదివారం జరిగే సీఎం ఆశీర్వాద సభకు ఖమ్మం నగర ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ దమ్ము ఏంటో చూపిస్తారని ఆమె అన్నారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తాము పువ్వాడ అజయ్ తోనే ఉంటామని టిఆర్ఎస్ పార్టీలోనే ఉంటామని ఎటువంటి మార్పులు జరగవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్త ఆర్‌జేసీ.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టుల ఘాతుకం

- బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రతన్ దూబేను హత్య

నవతెలంగాణ-చర్ల

సరిహద్దు చత్తీస్గఢ్ నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగట్టారు. బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రతన్ దూబేను హత్య చేసారు. సార్వత్రిక ఎన్నికలకు మూడు రోజుల మందు ఈ ఘటన చోటు చేసుకుంది. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయనను మావోయిస్టు హత్య చేశారు. రతన్ దూబే కౌశల్నార్ జిల్లా పంచాయతీ సభ్యుడు. ఈ ఘటన తర్వాత తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బస్తర్‌లో ఎన్నికల ప్రచారాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఈ ఘటనతో దూబే కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. కాగా ఈనెల ఏడవ తారీఖున సుక్మా, దంత్యవాడ, బీజాపూర్, జిల్లాలలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.



నీతి, నిజాయితీకి పట్టం కట్టండి

సీపీఐ(ఎం)ని గెలిపించండి

- 8న పార్టీ అభ్యర్థి నామినేషన్
- రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా

నవతెలంగాణ-భద్రాచలం



నీతి, నిజాయితీగా నిలబడి ప్రజా సమస్యలపై అనునిత్యం పనిచేసే సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిని అసెంబ్లీకి పంపించాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో పార్టీ పోటీ చేస్తుందని పార్టీ అభ్యర్థి నవంబర్ 8న నామినేషన్ వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. శనివారం పార్టీ భద్రాచలం పట్టణ జనరల్ బాడీ సమావేశం ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో సీపీఐ(ఎం) శాసనసభ సభ్యులుగా కుంజా బొజ్జి, ముర్ల ఎర్రయ్య రెడ్డి, సున్నం రాజయ్య నీతి, నిజాయితీగా ప్రజలకు సేవ చేశారని గుర్తు చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో వారు చేసిన కృషి ఫలితంగానే అభివృద్ధి జరిగిందని అన్నారు. పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేసిందని, పోడు భూములకు పట్టాలు, తునికాకు బోనస్ కోసం పోరాడి సాధించిన ఘనత కమ్యూనిస్టులదని అని అన్నారు. అసెంబ్లీలో ప్రజావాణిని వినిపించాలంటే సీపీఐ(ఎం) గెలిపించాలని మచ్చా పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గంలో పార్టీ ప్రజలకు అండగా నిలుస్తూ అనేక కష్ట కాలాలలో కరోనా, వరదలు మొదలగు సమయాలలో ప్రజలకు అండగా నిలిచిందని అది నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని అన్నారు. నియోజవర్గంలో విలువలు లేని వారిని పోరాటం చేతకానివారిని ఓడించాలని ప్రజల పక్షాన నిరంతరం నిలబడి పనిచేసే సీపీఐ(ఎం)ను గెలిపించాలని అన్నారు. పార్టీ అభ్యర్థి నవంబర్ 8 తేదీన నామినేషన్ వేయడం జరుగుతుందని ఈ సభకు ప్రజలు వేలాదిగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ డీసీసీబీ చైర్మెన్ ఎలమంచి రవికుమార్, జిల్లా నాయకులు మధు, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, వై.వెంకట రామారావు, పి.సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు సిహెచ్ మాధవ్, కుంజా శ్రీనివాస్, లక్ష్మీకాంత్, యు.జ్యోతి, జీవనజ్యోతి, ఏ.రత్నం, కోరాడ శ్రీనివాస్, సత్య, ఎన్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

63.5 కేజీల గంజాయి పట్టివేత

- ఇరువురు అరెస్టు

నవతెలంగాణ-బూర్గంపాడు

మండలంలోని మొరంపల్లి బంజర గ్రామంలో ఓ కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. 63.5 కేజీల ఎండు గంజాయిని స్వాధీన పరుచుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా నేర నియంత్రణలో భాగంగా అబ్కారీ శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్‌మ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ సూచనలతో, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, కొత్తగూడెం జిల్లా అబ్కారీ అధికారి జానయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ స్టేట్ టాస్క్ ఫోర్స్, ఖమ్మం ఏసీ ఎన్ఫోర్స్మెంట్, కొత్త గూడెం డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ అధికారులు సిబ్బంది శనివారం బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర ప్రధాన కూడలి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఓ కారులో తరలిస్తున్న 63.5 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు అసిస్టెంట్ ఎక్సైజ్ సుపెరిండెంట్ కరంచంద్ తెలిపారు. ఎండు గంజాయి అక్రమ రవాణా సమాచారం మేరక మోరంపల్లి బంజర సర్కిల్ వద్ద వాహన తనిఖీలు జరిపేటప్పుడు ఒక స్విఫ్ట్ డిజైర్ కార్ అను మానాస్పదంగా వస్తుండగా దానిని నిలువరించడానికి ప్రయత్నించారు. ఆపకుండా కొద్ది దూరం దూసుకెళ్లి ముందున్న ఒక ద్విచక్ర వాహనాన్ని, ఆటోని డీ కొట్టి రోడ్ పక్కకు ఆగిపోయింది. కారులోని ముగ్గురు వ్యక్తులు దిగి పారిపోతుండగా సిబ్బంది సహాయంతో ఇద్దరిని పట్టుకున్నారు. కారును తనిఖీ చేయగా డిక్కీలో తెల్లటి బస్తా సంచులలో గంజాయిని గుర్తించారు. ముద్దాయిలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరుకు చెందిన తులసిరామన్, గణేష్ కుమార్, పారిపోయిన వ్యక్తి తమిళనాడుకు చెందిన అస రుతిన్ తెలిపారు. ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి తెలంగాణ మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరుకి ఎండు గంజాయి తరలిస్తున్నారని, ఇరువురిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. తరలిస్తున్న ఎండు గంజాయిని, రవాణాకు వాడిన కారును, వారి వద్ద లభించిన పదునైన కత్తిని, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి భద్రాచలం అబ్కారీ స్టేషన్‌కి తరలించినట్టు, స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ బహిరంగ మార్కెట్లో సుమారు రూ.16 లక్షల వరకు ఉంటుందని అధికారి తెలిపారు. ఈ తనిఖీల్లో అబ్కారీ శాఖ సీఐలు లతీఫ్, వెంకట్ రాం రెడ్డి, సర్వేశ్వరరావు, నాగేశ్వరరావు, రహీమున్నిసా, ఎస్ఐలు మురళి కృష్ణ, మురళి, గౌతమ్ సిబ్బంది పాల్గొన్నారు.



గుండె నిండా గులాబీ జెండా

- ప్రతి గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- బీఆర్ఎస్ వైపే రాష్ట్ర ప్రజలు
- విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు

నవతెలంగాణ-బూర్గంపాడు

గుండె నిండా గులాబీ జెండా వుందని, ప్రతి గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని, బీఆర్ఎస్ వైపే రాష్ట్ర ప్రజలు వున్నారని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీలోని శ్రీరాంపురం ఏరియాలో శనివారం అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చెందిన సుమారు 150 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గడపగడపకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఏదో ఒక సంక్షేమం వారి గడపకు వచ్చిందని ఆయన అన్నారు. ప్రజలందరికీ గుండె నిండా గులాబీ జెండా ఉన్న దని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరం తర శ్రమిస్తున్నదని ఆయన అన్నారు. అందులో భాగంగా ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా పాలన అందించడం జరుగుతుందన్నారు. 24 గంటల విద్యుత్‌తో పాటు రైతు బంధు రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ప్రజలు అడగకముందే ప్రవేశపెట్టి అమలు చేస్తు వాళ్ళన్న ఘనత సీఎం కేసీఆర్ దేనని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, సొసైటీ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగ దీష్, పార్టీ యువజన విభాగ మండల అధ్యక్షులు గోనెల నాని, సారపాక టౌన్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌ను ఆదరించండి

- బీఆర్ఎస్ ఎన్నికల పరిశీలకుడు వెంకట రమణ

నవతెలంగాణ-అశ్వారావుపేట

నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తించి ప్రజలు ఓటు వేయాలని పార్టీ ఇన్చార్జ్ ఉప్పల వెంకటరమణ పిలుపునిచ్చారు. కళ్ళ ముందు కనిపించే అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చాను అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. స్థానిక పార్టీ ఎన్నికల కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యం అవుతుందని చెప్పారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఒక్క ఎమ్మెల్యే నే గెలిచారని, అయినా సీఎం కేసీఆర్ ఎటువంటి వివక్ష చూపకుండా అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిచ్చారని వివరించారు. జిల్లా అభివృద్ధికి ఎక్కువ నిధులు మంజూరు చేసి ఎమ్మెల్యేలను ప్రోత్సహించారు అని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కేసీఆర్ దేనని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం తెలంగాణ పథకాలు కావాలని కోరుకోవటం ఇందుకు నిదర్శనంగా ఉదాహరించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ప్రజావసరాల మేరకు ఇవ్వని ఎన్నో హామీలు, కొత్త పథకాలను అమలు చేశారని చెప్పారు. ఆసరా, రైతు బందు, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల ఉచిత విద్యుత్, పేద విద్యార్థులకు గురుకులాల ఏర్పాటు, సీసీ రోడ్లు, రైతు వేదికలు వంటి అనేక పథకాలను వివరించారు. నిధులు, నీళ్ళు, నియామకాల వివాదంలో కేసీఆర్ పాలన సాగుతోందని, ముఖ్యంగా మిషన్ కాకతీయ ద్వారా చేపట్టిన చెరువుల పునరుద్ధరణతో భూగర్భ జలాలు పెరిగాయని, అలాగే ములకలపల్లిలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే లక్ష్యం త్వరలోనే నెరవేరుతుందని, ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి అయినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 28 వేల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులకు హక్కు కల్పించడమే మే కాకుండా పెట్టుబడి సాయం క్రింద 'రైతు బంధు' ఇస్తున్నారని, 70 ఏళ్ళ కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని కేవలం తొమ్మిదిన్నర ఏళ్ళ లోనే సీఎం కేసీఆర్ చేసి చూపించాలని పునరుద్ఘాటించారు. ఒకరిద్దరు నాయకులు పోయినా బీఆర్ఎస్ కు ఎటువంటి ఢోకా లేదని, స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పూర్తిగా బలపడింది అని అన్నారు. ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాయ మాటలకు ఓటర్లు ఆగం కావొద్దని, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థిని ఆదరించాలని మరో సారి ప్రజలకు కోరారు. సమావేశంలో రైతు బంధు జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లా కో- ఆర్డినేటర్ నాగమణి, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, వైఎస్ ఎంపీపీ చిట్లూరి ఫణీంద్ర, టీఆర్ఎస్ నాయకులు యూఎస్ ప్రకాశరావు, జుజ్జూరు వెంకన్నబాబు, సత్యవరపు సంపూర్ణ, మందపాటి రాజమోహన్రెడ్డి, చిన్నంశెట్టి వెంకట నరసింహా, తదితరులు పాల్గొన్నారు.



గిరిజన గ్రామాలను సందర్శించిన ఐసీఎంఆర్ బృందం

- పలువురికి వైద్య పరీక్షలు
- వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-దుమ్ముగూడెం

దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గద్దమడుగు, కొమ్మనాపల్లి గ్రామాలను శనివారం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసిఎంఆర్) సెంట్రల్ ఢిల్లీ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా గ్రామాలలో రక్త పూత నమూనాలను సేకరించి ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించారు. సుమారు 80 మందికి రక్త పరీక్షలు చేయగా, ఎలాంటి మలేరియా కేసు నమోదు కాలేదు. ఈ సందర్భంగా సెంట్రల్ వైద్య బృందం ఆదివాసీలకు మలేరియాపై అవగాహన కల్పించారు. గ్రామాలను సందర్శించిన వారిలో సభ్యులు మనీష్ కుమార్, పాందేవ్ బట్, నరేంద్ర చంద్ర వంస్సితో పాటు సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంత్, హెల్త్ సూపర్వైజర్ సాగర్, టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నరసింహారావు, ఆశలు సుభద్ర, ఉమారాణి, జయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించని పార్టీలను తిరస్కరించండి

నవతెలంగాణ-టేకులపల్లి

రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరగబోతున్న సందర్భంలో ప్రధాన రాజకీయ పార్టీలు మహిళలకు సమాన ప్రాధాన్యత కల్పించి సీట్లు ఇవ్వలేదని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర నాయకురాలు బయ్యా శారద, జిల్లా గౌరవాధ్యక్షురాలు నోముల కళావతిలు అన్నారు. శనివారం వారు మాట్లాడారు. రాష్ట్రంలో పురుషుల కన్నా మహిళలే అధికంగా ఓటర్లుగా ఉన్నప్పటికీ అతి తక్కువ సీట్లను మాత్రమే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇచ్చాయన్నారు. పార్లమెంటులో 33శాతం రిజర్వేషన్ మహిళలకు కల్పిస్తూ చట్టం ఆమోదించబడినప్పటికీ దానిని 2024 అమలు చేస్తామనటం మహిళా ఓటర్లను మోసపుచ్చటమేనన్నారు. మహిళా వ్యతిరేక విధానాలను అమలు చేసిన ఆయా పార్టీలను ప్రజలు ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కల్తీ రాములమ్మ సహాయ కార్యదర్శులు మోకాళ్ళ సుగుణ, మల్లూరి సుగుణ, కోశాధికారి జాడి మంజుల తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పూజారిగూడెం యూత్

నవతెలంగాణ-చర్ల

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య యువత టీపీసీసీ మెంబెర్ నల్లపు దుర్గాప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ లీడర్ చీమలమరి మురళి కృష్ణా నేతృత్వంలో శనివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గతంలో వీరు బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తలుగా పనిచేశారు. జడ్పీటీసీ ఈర్ప శాంత, ఎంపీటీసీ మడకం పద్మలు, ఆలం శివ, బెల్లంకొండ ప్రశాంత్, శీలం సాగర్‌లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరగూడెం సర్పంచ్ ఎలక నరేంద్ర, చర్ల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ సిరిపూర్ శివ, సుందరి సురేష్, పులిగుండాల సర్పంచ్ సోడి చలపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాల్మన్ రాజ్, యువజన విభాగ నాయకుడు కడెం లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

వంగాల స్వామి గౌడ్ దశదినకర్మ

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ జిల్లా ప్రముఖ రాజకీయ నాయకులు పారి శ్రామికవేత్త వంగాల స్వామి గౌడ్ ఈ మధ్యకాలంలో మృతి చెందారు. కాగా శనివారం ఆయన దశదినకర్మ వారి స్వగృహం వలిగొండ మండలం, నెమిలికాల్వ గ్రామం నందు నిర్వహించారు. వీరికి భార్య స్వరూపరాణి, కుమారుడు-కోడలు వంగాల కిరణ్‌కుమార్‌గౌడ్-శిల్ప, కూతురు-అల్లుడు బూరుగుల శ్వేత-వినోద్‌కుమార్ గౌడ్, వనవళ్లు, మనమలు, వనవరాళ్లు ఉన్నారు. ఈ కార్యక్రమానికి అనేకమంది రాజకీయ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు. స్వామిగౌడ్ కూసుమంచి మండలంలో కిరణ్ స్టోన్ కసిన్ని నిర్వహించి చాలామందికి నిరుద్యోగులకు ఉపాధి ఇప్పటికే కల్పించారు. ఖమ్మం నల్గొండ జిల్లాతో పాటు ఖమ్మం జిల్లా నుంచి కూడా ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ కుమార్, జగన్ మోహన్ రావు, జబ్బార్, జావిద్, వెంకన్న బాబు, ఉపేందర్, భద్రం, పాల్గొన్నారు.

దేశాన్ని అమ్మేందుకు బీజేపీ కుట్ర

విభజించు - పాలించు పాలసీతో దేశ సమగ్రతకు ముప్పు

- రైతులు, కూలీలు, కార్మికులకు వ్యతిరేకంగా మోడీ విధానాలు
- అందుకే బీజేపీని ఓడించాలి : ఎస్వీకే వెబినార్‌లో అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు డా. అశోక్ ధావలే

హైదరాబాద్ : దేశాన్ని కార్పొరేట్లకు అమ్మేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు డా. అశోక్ ధావలే అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా వ్యాపారుల పరం చేస్తుందని చెప్పారు. బ్రిటీష్ వారు అమలు చేసిన విభజించు - పాలించు పాలసీని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదనీ, దీనివల్ల దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లుతుందన్నారు. "బీజేపీని ఓడించాలని కిసాన్ మోర్చా ఎందుకు పిలుపునిచ్చింది" అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రం శనివారం నిర్వహించిన వెబినార్‌లో అశోక్ ధావలే మాట్లాడారు. దేశంలో రైతులు, రైతు కూలీలు, కార్మికులు, మహిళలు, దళితులు, ఆదివాసీలు, బీసీలు, విద్యార్థులకు వ్యతిరేకంగా బీజేపీ విధానాలున్నాయనీ, అందుకే త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికలతో పాటు సాధారణ ఎన్నికల్లో కూడా బీజేపీని ఓడించాలని సంయుక్త కిసాన్ మోర్చా, అఖిల భారత కిసాన్ సభ పిలుపునిచ్చిందని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను దేశ రైతాంగం సమిష్టిగా ఏకతాటిపైకి వచ్చి తిప్పికొట్టిందన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో రోడ్లపై 380 రోజులు రైతులు ఆందోళన చేయడంతో మోడీ ఆ చట్టాలను వెనక్కి తీసుకున్నారని గుర్తుచేశారు. ఆ ఉద్యమంలో 750 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అమరులకు నివాళు లర్పించారు.

మోడీ అధికారం చేపట్టిన తర్వాత దేశంలో లక్షకు పైగా రైతులు, రైతు కూలీలు ఆత్మహత్య చేసుకున్నారని నేషనల్ క్రై రికార్డ్సు బ్యూరో ప్రకటించిందనీ, ప్రపంచ ఆకలి సూచి-2023లో బారత దేశం 111వ స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలకు మోడీ ప్రభుత్వ విధానాలే కారణమని చెప్పారు. రైతులు పండించే ప్రతి పంటకు ఎమ్మెస్పీ ఇవ్వాలన్న స్వామినాథన్ కమిషన్ సిపార్సులను మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, డీజిల్ రేట్లు విపరీతంగా పెంచడంతో రైతుకు సాగు భారంగా మారిందన్నారు. ప్రతి పంటకు ఎమ్మెస్పీ ప్రకటించాలనీ, రైతులు, రైతు కూలీలకు ప్రతి నెలా పెన్షన్ ఇవ్వాలని, రైతు రుణాలు మాఫీ చేయాలని అశోక్ ధావలే డిమాండ్ చేశారు. వరికి కేంద్రం ప్రకటించిన మద్దతుధర కంటే అధికంగా కేరళలో రైతులకు ఆరాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26,27,28 తేదీల్లో దేశ వ్యాప్తంగా మహా ధర్నాకు ఎస్‌కెఎంతో పాటు అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అశోక్ ధావలే చెప్పారు.

మహాదేవ్ యాప్ పేరిట కాంగ్రెస్ అవకతవకలు

- కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాదేవ్ యాప్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఆర్థిక అవకతవకలకు పాల్పడు తున్నదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ప్రతి ఒక్కరి నెంబర్ వస్తుందనీ, అప్పుడు వాళ్లు కూడా జైలుకు వెళ్లాల్సిందేనని ఎమ్మెల్సీ కవితనుద్దేశించి అన్నారు. తెలంగాణ సర్కారు గొప్పలు చెప్పిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందనీ, ఆ ప్రాజెక్టు బిగ్గెస్ట్ ఇంజినీరింగ్ బ్లండర్ అని విమర్శించారు. బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శని వారం హైదరాబాద్‌కు వచ్చారు. రాజా సింగ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం హోటల్ కత్రియాలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా తాను బ్యాట్ మెన్‌గా వచ్చాననీ, బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు. ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్‌లలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో దోచుకున్నాయని ఆరోపించారు.

రాజస్థాన్ సచివాలయ ంలో కోట్లు, కిలోల కొద్దీ బంగారం దొరకడమే దానికి నిదర్శనమన్నారు. విదేశాల నుంచి కూడా ఆ పార్టీకి డబ్బులు వస్తున్నాయనీ, మహాదేవ్ యాప్ పేరిట రూ.508 కోట్లు ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ భాగేల్ కు అందాయని ఆరోపించారు. కాంగ్రెస్ గ్యారెంటీలు వర్కవుట్ కావట్లేదన్నారు. తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఆలస్యంతో ఎంతోమంది మరణించారని తెలిపారు. సీఎం కేసీఆర్ మంచి చేస్తారనుకుంటే నిరు ద్యోగులను మోసం చేశారని ఆరోపిం చారు.

కేసీఆర్ జాతీయ రాజకీయాలు చేద్దామనుకుంటే ఆయన బిడ్డ కవిత ఢిల్లీ లిక్కర్ కేసులో జాతీయ స్థాయి వార్తల్లో నిలిచిందని విమర్శించారు. లిక్కర్ కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి జైల్లో ఉన్నారనీ, తప్పు చేసిన వారె వ్వరూ తప్పించుకోలేరని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరివార్ సర్వీస్ కమీషన్‌గా మారిందని ఆరోపించారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలపై చర్చకు సిద్ధమేనా అని ప్రశ్నించారు. హామీలన్నీ విస్మరిం చారని విమర్శించారు.

మేడిగడ్డ బ్యారేజ్‌పై సీబీఐ విచారణ జరపాలి

- నిజానిజాలను ప్రజలకు తెలపాలి : కిషన్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి/ మహాదేవపూర్

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కుంగుబాటుపై సీఎం కేసీఆర్ వెంటనే సీబీఐ విచారణకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. లేదంటే ప్రభుత్వమే సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను తెలంగాణ సమాజానికి తెలపాలని కోరారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌లో కుంగిపోయిన పిల్లర్లు, ప్రాజెక్టును శనివారం కిషన్ రెడ్డి నేతృత్వంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, భూపాలపల్లి మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులు చందుపట్ల కీర్తి రెడ్డి, చందుపట్ల సునీల్ రెడ్డి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా మేడిగడ్డ ప్రాజెక్టును విహంగ వీక్షణం చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బ్యారేజ్‌లో 20వ పిల్లర్లు కుంగిపోవడం, పగుళ్లు ఏర్పడటంతో మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తిగా ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కోట్ల రూపాయల ప్రజా సొమ్మును కేసీఆర్ దుర్వినియోగం చేశారన్నారు. అతనే ఇంజినీరింగ్, కాంట్రాక్టర్ ఇతర అవతారాలెత్తి అవినీతికి పాల్పడ్డారని, ప్రజలెరికీ మేలు జరుగకపోగా సీఎం కుటుంబ సభ్యులే లబ్ది పొందారని ఆరోపించారు. ప్రాజెక్టులో జరిగిన ఘటన తెలియగానే విచారణ కోసం కేంద్ర జల మంత్రిత్వ శాఖకు లేఖ రాశానని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు కాళేశ్వరాన్ని పరిశీలించి కేంద్రానికి కీలక అంశాలు నివేదించినట్టు తెలిపారు. ఆ నివేదికను కేంద్ర ప్రభుత్వం రాష్ట ప్రభుత్వానికి పంపించిందన్నారు.

ఫాక్స్‌కాన్‌పై కేటీఆర్ తప్పుడు ప్రచారం

- టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌కు రావాల్సిన కర్నాటక రాష్ట్రానికి తరలించాలంటూ డీకే శివకుమార్ ఫోక్స్‌కాన్ కంపెనీకి లేఖ రాసినట్టు మంత్రి కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం సమస్యను పక్కదారి పట్టించేందుకు కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వార్ రూమ్ నుంచి డీకేతో మాట్లాడామనీ, ఆయన లేటర్‌హెడ్ ట్యాపర్ చేసినట్టు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని తెలిపారన్నారు. గ్రామ, బూతు స్థాయి నాయకుడిలా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను బదనాం చేసేలా ఆయన ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఫేక్ న్యూస్, మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఓయూలో బస్సు పెట్టి కర్నాటకకు రమ్మంటే కేటీఆర్ రాలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళారీ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు.

15 రోజులు... 54 నియోజకవర్గాలు

సీఎం కేసీఆర్ ప్రచారం షెడ్యూల్ ఖరారు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 13 నుంచి 28వ తేదీ వరకు 15 రోజుల్లో 54 నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం చేసేలా ప్రణాళిక రూపొందించారు.

ఇప్పటి వరకు 30 నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభల పేరుతో సుడిగాలి పర్యటనలు చేస్తూ, పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ఆయన ఈ స్పీడ్‌ను మరింత పెంచారు. రోజూ కనీసం మూడు నుంచి నాలుగు నియోజవర్గాల్లో జరిగే బహిరంగ సభల్లో ఆయన పాల్గొంటారు. ఈ నెల 9 నుంచి 12 వరకు జరిగే సభల షెడ్యూల్ గతంలోనే ఖరారైన విషయం తెలిసిందే. ఈ నెల 9న సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో నామినేషన్లు దాఖలు చేస్తారు.

25న హైదరాబాద్‌లో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటారు. 28వ తేదీ వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజవర్గాలతో పాటు తాను పోటీచేస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో జరిగే సభతో ఎన్నికల ప్రచారాన్ని ముగిస్తారు.

దేశానికి దిక్సూచి తెలంగాణ మోడల్

- షోలాపూర్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశానికి తెలంగాణ మోడల్ దారిచూపుతుందనీ, సీఎం కేసీఆర్ పాలనలో అన్నిరంగాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మహారాష్ట్రలో చేనేత కార్మికుల బాధలు, కష్టాలు తీరాలంటే తెలంగాణ నమూనానే ఏకైక పరిష్కారమని అభిప్రాయపడ్డారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా షోలాపూర్ వెళ్లిన ఆమె అక్కడి వస్త్ర పరిశ్రమలను సందర్శించి, వాటి నిర్వాహకులు, కార్మికులతో మాట్లాడారు. దానికి సంబంధించిన వీడియోను ఆమె ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహారాష్ట్రలోని పరిశ్రమలకు నీరు, విద్యుత్ కొరత తీవ్రంగా ఉన్నాయనీ, కరెంటు చార్జీలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా లేవన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలవుతున్న పథకాలను ఆమె వివరించారు.

బీజేపీకి వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యం

- ఎన్ఈపీ, ఫీజుల పెంపుపై ఆగ్రహం
- 16 విద్యార్థి సంఘాలతో కూటమి
- కేంద్రం తీరును తప్పుబడుతూ భారీ ఎత్తున ప్రచారానికి ప్రణాళికలు



న్యూఢిల్లీ : కేంద్రంలోని అధికార బీజేపీకి వ్యతిరేకంగా విద్యార్థులు ఏకమయ్యారు. బీజేపీని, నూతన విద్యా విధానం (ఎన్ఈపీ), క్యాంపస్‌లలో మతతత్వం, ఫీజుల పెరుగుదలను వ్యతిరేకిస్తూ దాదాపు 16 విద్యార్థి సంఘాలు చేతులు కలిపాయి. ఇందులో వామపక్ష, ప్రతిపక్షాలకు చెందిన విద్యార్థి సంఘాలు ఉన్నాయి. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, సీఆర్జేడీ, డీఎంకే విద్యార్థి విభాగం, ఎన్ఎస్‌యూఐ, సమాజ్‌వాదీ ఛాత్ర సభ వంటి పేరు పొందిన విద్యార్థి సంఘాలు ఇందులో ఉన్నాయి. ఎలాంటి సంప్రదింపులు జరపకుండానే తీసుకొచ్చిన ఎన్ఈపీని విద్యార్థి సంఘాలు తప్పుబట్టాయి. ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి ముఖ్యమైన భాగాలను తొలగించి విద్యారంగానికి మతం రంగు పూస్తున్నారని ఆరోపించాయి. ఈ మేరకు ఈ విద్యార్థి సంఘాలు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. " విద్యారంగం విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి గతంలో ఎన్నడూ లేని విధంగా మరింత స్పష్టంగా ఉన్నది. ప్రభుత్వ విద్యా వ్యవస్థలను నిర్వీర్యం చేసి రాజ్యాంగ దృష్టికి ప్రాథమికంగా విరుద్ధంగా ఉండే మత విధ్వంసక పథకంతో భర్తీ చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నది. దేశం పేరు ఇండియాను పుస్తకాల నుంచి తొలగించే ప్రయత్నాన్ని బీజేపీ ఇప్పటికే మొదలు పెట్టింది" అని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. వచ్చే ఏడాది దేశంలో లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నాయనీ, అలాగే, బీజేపీ ప్రభుత్వాన్ని నియంత్రించే ప్రపంచంలోనే అతిపెద్ద ఫాసిస్టు సంస్థ ఏర్పడి 2025 నాటికి వందేండ్లు పూర్తి చేసుకుంటున్నదని ఆరెస్సెస్‌ను పరోక్షంగా ఉటంకిస్తూ వెల్లడించాయి.

'విద్యార్థులకు తెలిసేలా ప్రచారం'

ఎన్ఈపీ ప్రేరిత ఫీజుల పెంపుపై తాము దేశవ్యాప్తంగా త్వరలోనే ప్రచారాన్ని నిర్వహించి విద్యార్థులకు తెలియజరుస్తామని ఎస్ఎఫ్ఐ జనరల్ సెక్రెటరీ మయూఖ్ బిశ్వాస్ అన్నారు. క్యాంపస్‌లలో కాషాయీకరణను సహించబోమని స్పష్టం చేశారు. ఎన్ఈపీ దేశ సమగ్రత, సహకార సమాఖ్య విధానాన్ని వ్యతిరేకమని డీఎంకే విద్యార్థి విభాగం హెడ్ సివిఎంపి ఎఝిలరసన్ ఆరోపించారు. బీజేపీ పాలనలో ప్రయివేటీకరణ దారుణంగా పెరిగిపోతున్నదని సీఆర్జేడీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక భారతి ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ పాలనలో యూనివర్సిటీలలో ఫీజులు పెరిగాయనీ, జేఎన్‌యూ వంటి క్యాంపస్‌లలో పోరాటాలు జరిగాయన్నారు.విద్య కేంద్రీకరణ, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు భారీ ప్రచారానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయని భారతి ఆరోపించాం

నేనెందుకు కబ్జాలు చేస్తా?

- నాకే ఏడెనిమిది వందల ఎకరాల భూముంది
- కేసీఆర్ అంటే విశ్వాసం...బీఆర్ఎస్ అంటే భరోసా
- అధికారంలోకి మళ్లీ మా ప్రభుత్వమే
- కాళేశ్వరంపై కమిటీ రిపోర్టు..ఎలక్షన్స్ స్టంట్ : ప్రెస్‌క్లబ్ మీట్ ది ప్రెస్‌లో మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'నేనెందుకు కబ్జాలు చేస్తా? నాకే ఏడెనిమిది వందల ఎకరాల భూముంది. కష్టపడి సంపాదించున్న. తెలంగాణలో జరిగిన అభివృద్ధితో నా ఆస్తుల విలువ అమాంతం పెరిగింది. కబ్జా చేసినట్టు నిరూపించండి. అది నిజమైతే నేనే దగ్గరుండి రిజిస్ట్రేషన్ చేయిస్తా. ఎవరిష్టమొచ్చినట్టు వారు మాట్లాతారు. దారిన పోయే దానయ్య చేసే ఆరోపణలు పట్టించుకోను' అని మంత్రి మల్లారెడ్డి అన్నారు. 'కిషన్‌రెడ్డి లేఖ రాశారంట..డ్యామ్ స్టేఫీ వాళ్లు వచ్చి కాళేశ్వరం అడుగుకుపోయిరంట...డ్యామ్ పనికిరాదని నివేదిక ఇచ్చిరంట..ఒక్కరోజులో ఇదంతా సాధ్యమా? బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి కాళేశ్వరంపై కమిటీ రిపోర్టు ఇచ్చింది. ఇదంతా ఎన్నికల స్టంట్' అని విమర్శించారు. కేసీఆర్ అంటే విశ్వాసమనీ, బీఆర్ఎస్ అంటే భరోసా అని చెప్పారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని నొక్కి చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతున్నదనీ, అన్నింటిలోనూ నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు. 56 ఏండ్లు పాలించిన కాంగ్రెసోళ్లు కరెంటు ఇచ్చే అవకాశమున్నా ఇవ్వలేకపోయారనీ, సరిపోను నీళ్లున్నా ప్రజలకు అందించలేకపోయారని విమర్శించారు. వాళ్లకు పరిపాలించ చేత కాలేదన్నారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవి కొనుక్కుని సీట్లు అమ్ముకుంటున్నాడని కాంగ్రెస్ నేతలే ఆరోపిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఆలూలేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టుగా కాంగ్రెసోళ్లు అప్పుడే తాము గెలిచి ఎమ్మెల్యేలు అయినట్టు భ్రమించి మంత్రి పదవుల కోసం కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. కర్నాటకలో కాంగ్రెస్ గెలిచిందని జబ్బలు సరుసుకుంటే సరిపోదన్నారు. దేశమంతటా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే బీజేపీ గెలుస్తూ వస్తోందన్నారు. ప్రాంతీయ పార్టీలున్న చోట్ల బీజేపీ పప్పులు ఉండకట్లేదన్నారు. పాలనలో ప్రజలపై భారాలు మోపే విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని విమర్శించారు. మోడీ పాలన మస్తు ఫిరమైపోయిందనీ, ధరలు పెంచుకుంటూ పోతే పేదలు ఎట్లా బతుకుతారని ప్రశ్నించారు. రాష్ట్ర సంపద పెంచుడు...పేదలకు పంచుడు ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాకనే మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. తాను విద్యాసంస్థలు, యూనివర్సిటీ పెట్టి దేశంలోనే ఎక్కడా లేని విధంగా 220 కోర్సుల్లో విద్య అందిస్తున్న ఘనత తనదన్నారు. 40వేలకు పైగా విద్యార్థులు తమ కళాశాల్లో ఇంజినీరింగ్ విద్య అభ్యసిస్తున్నారని చెప్పారు. తనకే డబ్బులు ఫుల్‌గా ఉన్నాయనీ, వేరేవాళ్ల ఆస్తులను కబ్జా చేయాల్సిన అవసరం తనకు లేదని కొట్టిపడేశారు. జవహర్‌నగర్‌లో 40 వేల మంది పేదలకు ఇండ్ల స్థలాల సమస్యను క్లియర్ చేసిన ఘనత తనదన్నారు. డంపింగ్ యార్డుతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే తట్టుకోలేక కేటీఆర్ వెంట పడి అక్కడ చెత్త ద్వారా విద్యుత్ తయారు చేసే ప్లాంట్ పెట్టించామన్నారు. 300 మంది కాదు..ఎంత మంది అయినా సరే తనపై పోటీ చేసే హక్కుందనీ, ప్రజలు తననే ఆశీర్వదిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాలనాయుడు, రవికాంత్‌రెడ్డి, గోపరాజు, తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ నివేదికలో తొందరపాటు అంశాలున్నాయి

- ఎన్‌డీఎస్ఏ కు రజత్ కుమార్ లేఖ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ లేవనెత్తిన అంశాలు, ఆరోపణలపై తగిన వివరాలతో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నివేదికకు సంబంధించి వివరణ ఇస్తూ నీటిపారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మెన్‌కు లేఖ రాశారు. "నివేదికలో చాలా వరకు సంబంధం లేని అంశాలున్నాయి. వాస్తవాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదు. రాష్ట్ర అథారిటీ ఇచ్చిన వివరాలను పూర్తిగా పరిశీలించలేదు. నివేదికలో తొందరపాటు అంశాలున్నాయి. విచారణ పూర్తికాకుండా కుంగుబాటుకు సరైన కారణాలు నిర్ధారించలేం. ప్రస్తుత స్థితిలో కేంద్ర అథారిటీతో అంగీకరించలేం. క్వాలిటీ కంట్రోల్ సరిగా లేదన్న అభిప్రాయంతో ఏకీభవించలేం" అని రజత్ కుమార్ లేఖలో పేర్కొన్నారు.


కుంగిన ఆనకట్టను పరిశీలించిన అనంతరం జాతీయ అథారిటీ ఇచ్చిన నివేదికపై నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈఎన్సీలు, ఇంజినీర్లతో సమావేశమైన ఆయన నివేదికలోని అంశాలపై చర్చించారు. అనంతరం అథారిటీ చైర్మన్కు లేఖ ద్వారా వివరణ ఇచ్చారు.

మేం సిద్ధం: ఎల్ అండ్ టీ

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు, నాణ్యతా ప్రమాణాలకు లోబడే మేడిగడ్డ ఆనకట్టను నిర్మించామని, ఏడో బ్లాక్ దెబ్బతిన్న కొంత భాగాన్ని పునరుద్ధరించేందుకు కట్టుబడి ఉన్నామని లార్సెన్ అండ్ టుబ్రో సంస్థ ప్రకటించింది. ఆనకట్ట పునరుద్ధరణ పనులకు సంబంధించి ఆ సంస్థ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఆనకట్ట నిర్మించి 2019లో అప్పగించినట్టు పేర్కొంది. మేడిగడ్డ ఆనకట్ట ఐదు సార్లు వరద సీజన్లను ఎదుర్కొందని తెలిపింది. మేడిగడ్డ అంశం ప్రస్తుతం సంబంధిత అధికార వర్గాల పరిశీలన, విచారణ, చర్చల్లో ఉందని ఎల్అండ్ వివరించింది. తదుపరి కార్యాచరణపై అధికారులు నిర్ణయానికి వచ్చిన వెంటనే దెబ్బతిన్న భాగాన్ని పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది.

ఈనెల 7న 'హనుమంతుడు అందరివాడే' బుక్ రిలీజ్

- కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ వెల్లడి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నా 50 ఏండ్ల రాజకీయ అనుభవాన్ని కూర్చి 'హనుమంతుడు అందరివాడే' పేరుతో నా జీవిత చరిత్ర పుస్తకాన్ని రాస్తున్నట్టు మాజీ ఎంపీ వి హనుమంతరావు వెల్లడించారు. విద్యార్థి, యూత్ కాంగ్రెస్, పీసీసీ అధ్యక్షులుగా, కేంద్ర, రాష్ట్ర మంత్రిగా నా అనుభావాలను పొందుపరిచినట్టు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వచ్చే తరం వారికి తెలియాలంటూ బుక్ రాస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చౌహన్, కర్నాటక మంత్రి బొసురాజు, దీపాదాస్ మున్షి హాజరు కానున్నారు.

వైఖరి మార్చుకోకుంటేబీజేపీని భూస్థాపితం చేస్తాం

- తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సీలను వర్గీకరించే అంశంపై బీజేపీ వైఖరి మార్చుకోకుంటే ఆ పార్టీని రాష్ట్రంలో భూస్థాపితం చేస్తామని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ హెచ్చరించింది. శనివారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో జేఏసీ చైర్మెన్ చెరుకు రాంచందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆ సమావేశాన్ని ఉద్దేశించి రాంచందర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇల్లును, బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామనీ, ప్రధాని మోడీని అడ్డుకుంటామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడానికి వీలుకాదని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. కిషన్ రెడ్డి, మోడీలు మాలల, రాజ్యాంగ వ్యతిరేకులని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాలల పంతం - బీజేపీ అంతం అనే నినాదంతో ఆ పార్టీని ఓడిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ నల్లాల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

అమెజాన్ ఉద్యోగుల భారీ సమ్మె

- ఒక్క పౌండ్ వేతనం పెంపుపై ఆందోళన



లండన్ : దిగ్గజ రిటైల్ కంపెనీ అమెజాన్‌కు ఉద్యోగ, కార్మికులు సెగ చూపిస్తున్నారు. బ్లాక్ ఫ్రైడే పేరుతో సమ్మె చేపడుతున్నట్టు హెచ్చరించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతమైన కంపెనీ తమ ఉద్యోగులకు కేవలం ఒక్క పౌండ్ మాత్రమే వేతనం పెంచడంతో యాజమాన్యంపై ఆ వర్గాల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలోనే బ్రిటన్‌లో వచ్చే మంగళవారం నుంచి శుక్రవారం వరకు సమ్మె చేయనున్నట్లు అమెజాన్ ఉద్యోగులు తెలిపారు. నవంబర్ 24న బ్లాక్ ఫ్రైడే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే నాలుగు రోజుల పాటు వాక్ అవుట్ నిరసన చేపట్టారు. ఒక్క పౌండ్ వేతనం పెంపును నిరసిస్తూ కొవెర్టి వేర్‌హౌజ్ వద్ద 1000 మంది పైగా కార్మికులు ఆందోళన చేయడానికి సిద్ధం అవుతున్నారు.

ప్రస్తుతం పది గంటల పని విధానంతో గంటకు 11.80 పౌండ్లు మాత్రమే చెల్లిస్తుందని.. ఇది తమ జీవన వ్యయాలకు సరిపోవడం లేదని జీఎంబి ఆర్గనైజర్ రాచెల్ ఫాగస్ పేర్కొన్నారు. ఒక్క పెద్ద కార్పొరేషన్‌లో కార్మికులకు అతి తక్కువ చెల్లింపులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొవెంట్రిలోని తమ సమ్మె బ్రిటన్‌లోని మొత్తం లాజిస్టిక్‌ను ప్రభావితం చేయనుందని ఆమె తెలిపారు. అమెజాన్ తన వేతన పెంపు ప్రాధాన్యతల్లో మార్పులు చేయాలని రాచెల్ డిమాండ్ చేశారు.

అంచనాలు మించిన ఎస్‌బీఐ..

- క్యూ2లో రూ.14,330 కోట్ల లాభాలు



న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మార్కెట్ నిపుణుల అంచనాలు మించి ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో ఎస్‌బిఐ నికర లాభాలు 8 శాతం వృద్ధితో రూ.14,330 కోట్లుగా నమోదయ్యాయి. రూ.14,220 కోట్ల మేర లాభాలు ఆర్జించే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణులు తొలుత అంచనా వేశారు. కాగా.. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.13,265 కోట్ల లాభాలు సాధించింది. క్రితం క్యూ2లో ఎస్‌బిఐ నికర వడ్డీపై ఆదాయం (ఎన్ఐఐ) 12.3 శాతం పెరిగి రూ.39,500 కోట్లుగా చోటు చేసుకుంది. రుణాల జారీలో 12.39 శాతం వృద్ధి నమోదయ్యింది. విదేశీ కార్యాలయాల రుణాలు రూ.5 లక్షల కోట్ల మార్క్‌ను చేరాయి. మొత్తం బ్యాంక్ డిపాజిట్లలో 11.91 శాతం వృద్ధి చోటు చేసుకుందని ఆ బ్యాంక్ తెలిపింది.

గడిచిన సెప్టెంబర్ త్రైమాసికం ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.55 శాతానికి తగ్గాయి. 2022 ఇదే సెప్టెంబర్ నాటికి 3.52 జీఎన్‌పిఎలు ఉన్నాయి. క్రితం క్యూ2 ముగింపు నాటికి ఎస్‌బీఐ నికర ఎన్‌పిఎలు ఏకంగా 0.64 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే కాలానికి 0.80 శాతంగా ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి బ్యాంక్ మొత్తం డిపాజిట్లు 11.91 శాతం పెరిగి రూ.46.89 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

బిఒబి లాభాల్లో 28శాతం వృద్ధి

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబీ) 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 28.4 శాతం వృద్ధితో రూ.4,253 కోట్ల నికర లాభాలు సాధించింది. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ)6.5 శాతం పెరిగి రూ.10,831 కోట్లుగా చోటు చేసుకున్నట్లు పేర్కొంది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.1,826 కోట్లుగా ఉన్న వడ్డీయేతర ఆదాయం.. గడిచిన క్యూ2లో ఏకంగా రూ.4,171 కోట్లుగా నమోదయ్యింది.

క్రోమ్‌లో దీపావళి ఆఫర్లు

హైదరాబాద్ : దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక డిస్కౌంట్లను అందిస్తున్నట్లు టాటా గ్రూపునకు చెందిన క్రోమ్ తెలిపింది. 'ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్' క్యాంపెయిన్‌లో తమ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు, గృహోపకరణాలు, స్మార్ట్‌ఫోన్లు, ఇతర విభాగాల ఉత్పత్తులపై పలు ఆకర్షణీయ ఆఫర్లను అందిస్తున్నామని పేర్కొంది. తగ్గింపు ధరలు నవంబర్ 15 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపింది.

బోస్టన్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో అపోలో జట్టు

చెన్నయ్ : అడ్వాన్స్ పెడియాట్రిక్ కేర్‌లో విజ్ఞానాన్ని పంచుకోవడానికి అమెరికా కేంద్రంగా పని చేస్తున్న బోస్టన్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో జట్టు కట్టినట్లు అపోలో హాస్పిటల్స్ వెల్లడించింది. ఇందుకోసం పెడిసింక్ 2023 కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొంది. రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశంలో పెడియాట్రీషన్లకు సబ్ స్పెషాలిటీస్‌పై మరింత అవగాహన పెంచినట్లు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సనీతా రెడ్డి పేర్కొన్నారు.

నగరంలో లెక్కో కుచీనా షోరూం ఏర్పాటు

హైదరాబాద్ : ఇటాలియన్ ప్రేరేపిత మాడ్యులర్ కిచెన్‌లు, వార్డ్‌రోబ్‌లకు చెందిన లెక్కో కుచీనా హైదరాబాద్‌లోని నాగోల్‌లో కొత్త షోరూంను తెరిచింది. దాదాపు 2000 చదరపు అడుగుల్లో దీన్ని ఏర్పాటు చేసింది. నాణ్యత విషయంలో రాజీ పడకుండా, అత్యంత సున్నితమైన డిజైన్‌లను అందరికీ అందుబాటులో ఉంచాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నామని లెక్కో కుచీనా బిజినెస్ హెడ్ త్రిశూల్ డెవంగ, స్టోర్ పార్ట్‌నర్ రామ్ మోహన్ రావు పేర్కొన్నారు. తమ ఉత్పత్తులకు జర్మన్ ఇంజనీరింగ్ నాణ్యత హామీ ఇస్తున్నామన్నారు 2025 నాటికి దేశ వ్యాప్తంగా విస్తరించాలని నిర్దేశించుకున్నామన్నారు.

రెకిట్ నుంచి ఎసిడిటి తగ్గించే సిరప్

హైదరాబాద్ : ఎసిడిటి, గుండెల్లో మంటను తగ్గించడంలో సహాయపడే గావిస్కాన్ డబుల్ యాక్షన్ సిరప్‌ను ఆవిష్కరించినట్లు రెకిట్ తెలిపింది. ఆరోగ్యం, పోషకాహారం ఉత్పత్తుల కంపెనీ రెకిట్ ఈ కొత్త సిరప్‌ను తెలంగాణ మార్కెట్లోకి విడుదల చేసినట్లు శనివారం వెల్లడించింది. కడుపులో మంట వంటి లక్షణాలను గుర్తించడం చాలా కీలకం, ఛాతీలో అసౌకర్యాన్ని తగ్గించడానికి గావిస్కాన్ ఉపయోగపడుతుందని ఆ సంస్థ తెలిపింది.

బీఆర్ఎస్‌లో చేరిన రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బీజేపీ నుంచి వరంగల్ ఈస్ట్ టిక్కెట్ ఆశించి భంగపడి, ఆపార్టీకి రాజీనామా చేసిన రాకేష్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన్ని మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వాదానికి రూపురేఖను ఇచ్చిన వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. గొప్ప విజన్‌తో ఐటీ రంగాన్ని మంత్రి కేటీఆర్ ముందుకు తీసుకెళ్తున్నారనీ, భవిష్యత్ తెలంగాణ నిర్మాత ఆయనేనని చెప్పారు. మూడోసారి బీఆర్ఎస్ విజయం సాధించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన సయ్యద్ ఇబ్రహీం

- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనారిటీ నేత సయ్యద్ ఇబ్రహీం శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆపార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కే తారకరామారావు గులాబీ కండువా కప్పి ఆయన్ని పార్టీలోకి ఆహ్వానించారు. తిరిగి సొంతగూటికి చేరినట్టు ఈ సందర్భంగా ఇబ్రహీం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విజయం కోసం తాను పనిచేస్తానని చెప్పారు.